ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74005.

ఉదయం ★ ★ Regd. A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాబుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 13	4–00
100 అం॥ 12 సెలలు	,,	3–00
కంపెనీలు చెండరుకోర్టు నోటీసులు	,,	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4–00

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ బీడీ బీడీలు
ము ఖ్యమైన రైల్వే స్టేషన్ కొట్లలోను దొరుకును
GOVERNOR BEEDI FACTORY, MADRAS-12
DISTRIBUTORS- S.K.బాక్సా. 134, సుభాషోడు, సికందరాబాద్ (A.P.)

సంపుటి : 3 సంచిక 99 ★ సికిందరాబాద్ 10-1-1963 గురువారం ★ 6 పేజీలు 7 నయా పైసలు

సమితి బలాలకు చెందిన భారత సైనికులు కటాంగాలో పోరాడుతున్న దృశ్యం.

'ఆభరణాలుమినహా బంగారం దాచుకోడం చట్టవిరుద్ధం'

గోల్డ్ కంట్రోలు నిబంధనలు నేటినుండే అమలులోకి రానున్నట్టు మొరార్జీ ప్రకటన

దొంగ రవాణా అరికట్టడానికి ప్రభుత్వ చర్యలు

నెల లోపుగా నిల్వలను గురించిన వివరాలు ప్రభుత్వానికి తెలపాలని ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 9 (పి. టి. ఐ)

ఆభరణాలు, ఇతర వస్తువుల రూపంలో కొద్ది మొత్తాలు మినహా ప్రభుత్వానికి తెలుపకుండా బంగారాన్ని కలిగి ఉండటం చట్ట విరుద్ధమైన చర్యగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం బంగారం కంట్రోలు నిబంధనలు నేడు ప్రకటించింది.

భారత రక్షణ చట్టం క్రింద జారీచేసిన ఈ ఉత్తర్వు రేపటి నుంచి అమలులోనికి వస్తుంది.

బంగారం కంట్రోలు నిబంధనలను పాటించి, దొంగ రవాణాను తగ్గించి, క్రమంగా బంగారానికల గిరాకీ తగ్గి రావలసిందిగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు రేడియోలో ప్రసంగిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దేశ మంతటాఉన్న చేలాది కుటుంబాలవారు తమకుగల ఆభరణాలను గురించి ప్రభుత్వానికి నివేదించాలని కోరడం ప్రభుత్వ ఉద్దేశ్యంకాదని శ్రీ మొరార్జీదేశాయ్ నేటి ప్రసంగంలో వివరించారు. అదిమినహా మిగిలిన బంగారాన్ని గురించి రేపటినుండి నుండి నెలరోజులలోగా ప్రభుత్వానికి తెలియజేయాలని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

వారి వత్తిడివల్లగా కానీ, లేక ప్రత్యేక పర్మిట్ ద్వారా కానీ తప్ప అనుమతి పొందిన డీలర్లు మినహా మరేవ్యక్తి లేక సంస్థ ఆభరణేతరమైన అదనపు బంగారాన్ని సేకరించడం కూడా చట్ట విరుద్ధమేనని శ్రీ దేశాయ్ వివరించారు.

దేశంలో ఇకమీదట పాత నగల నుంచి కానీ లేక తదితర రూపాలలో ఉన్న బంగారంతో కాని చేసే ఆభరణాలలో 14 కేరట్స్‌కు మించి స్వచ్ఛమైన బంగారం ఉండరాదు.

ఆభరణం మినహా బంగారంతో మరే ఇతర వస్తువునైనా సాధారణలేక ప్రత్యేక అనుమతి లేకుండా తయారు చేయడం కూడా నిషిద్ధమే.

మార్కెట్‌లో దొంగ బంగారం అమ్మకాన్ని కష్టసాధ్యంగా చేసే నిమిత్తం బంగారాన్ని శుద్ధి చేసేవారు వర్తకులపైన వ్యక్తుల ఆభరణేత రూపంలో బంగారం క్రయ విక్రయాలపైన కంట్రోలును విధిస్తారు.

అమ్మకం నిమిత్తం చట్టాల కిత్యాబంగారం వర్తకానికి అనుమతి పొందిన వర్తకులు కూడా తమ వాణిజ్యాన్ని కొనసాగించడానికి ఈ మారిన నిబంధనల ప్రకారం లైసెన్స్‌ను పొందవలసి ఉంటుంది.

లైసెన్స్‌లు పొందినా బంగారం వర్తకులకు మాత్రమే ఆభరణేతర రూపంలో ఉన్న బంగారాన్ని కొనుగోలు చేయడానికి అనుమతిని ఇస్తారు.

బంగారం కంట్రోలు నిబంధనలను అమలుజరిపే నిమిత్తం గోల్డ్ కంట్రోల్

(మిగతా 6వ పేజీలో)

అవరోధాల కల్పనే షోంబే తిరిగి రాకలో ఆంతర్యం

రష్యా ఆరోపణ

మాస్కో, జనవరి 9

కటాంగా అధ్యక్షుడు మొయిసే షోంబే ఎలిజబెత్‌విల్‌కు తిరిగివచ్చడంలోని ఉద్దేశ్యం కటాంగా సమస్య పరిష్కారాన్ని త్వరగా కుదరనియకుండా ఆలస్యం చేయదలచడమేనని సోవియట్ అధికార వార్తా సంస్థ "టాస్" ప్రకటించింది.

షోంబే కు వ్యతిరేకంగా బెల్జియంలు పూర్తిగా మద్దతు నిస్తున్నాయని "టాస్" పేర్కొన్నది.

పశ్చిమ రాజ్యాల ఒత్తిడికి లోనై ఐక్యరాజ్య సమితి పోరాట విరమణ చేసిందని కూడా "టాస్" ఆరోపించింది.

(శ్రీ) బి. కె. నెహ్రూ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ జనవరి 9

అమెరికాలో భారత రాయబారి (శ్రీ) బి. కె. నెహ్రూ ఇండియా ప్రభుత్వంతో సమాలోచనలు జరిపే నిమిత్తం నేడు ఇక్కడికి వచ్చారు.

అమెరికా ఆయుధ ఆర్థిక సహాయం పై ఆయన నెహ్రూతో చర్చలు జరుపుతారు.

రాష్ట్రంలో రక్షణనిధికి రూ. కోటి పదకొండు లక్షలు వసూలు

హైదరాబాదు, జనవరి 9

జాతీయ రక్షణనిధికి రాష్ట్రంలో ఇంతవరకు రు. 1,11,17,249 లు, 47,307 గ్రాముల బంగారం విరాళంగా అందాయి.

బహిరంగ సభ నుండి తిరిగివస్తున్న ప్రజలపై బాంబు ప్రయోగం

అక్కాలో సంఘటన

అక్కా జనవరి 9 (రాయిటర్)

అధ్యక్షుడు యన్ కూమా హత్యకైన ఒక బహిరంగ సభ అనంతరం తిరిగి వస్తున్న ప్రజల గుంపుపై ఒక బాంబును వేసినట్లు, దేశీయాంగ మంత్రిత్వశాఖ నిన్న యిక్కడ ప్రకటించింది.

చాలామంది ప్రజలు గాయపడారని వారందరిని ఆక్కా ఆస్పత్రిలో చేర్చారని కూడా ఈ ప్రకటనలో ఉంది.

ఈ సందర్భంలో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు కూడా ఆ ప్రకటనలో ఉంది.

డాక్టర్ బెనర్జీ కలకత్తా చేరిక

నెహ్రూకు చౌఎన్-లై సందేశంతో నేడు ఢిల్లీకి పయనం

కలకత్తా జనవరి 9

పెకింగ్‌లో భారత దౌత్యాధికారి డాక్టర్ పి కె బెనర్జీ, హాంకాంగ్ నుండి ఢిల్లీకి వెళుతూ నేటిరాత్రి ఇక్కడికి చేరుకున్నారు. రేపు ఉదయం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్ళనున్నారు

శ్రీ బెనర్జీ కలకత్తాలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావోకు, భారతప్రధాని శ్రీ నెహ్రూకు, ఢిల్లీలో జరుగనున్న చర్చలు సఫలం కాగలవని తాను ఆశిస్తున్నానని అన్నారు,

పెకింగ్‌లో ఇటీవల జరిగిన చర్చల వివరాలని పురస్కరించుకుని ఈ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నానని శ్రీ బెనర్జీ అన్నారు

సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండార్‌నాయకే రేపులాత్రికే ఢిల్లీ చేరుకోనున్నారు.

ఈ నెల 11 నుండి ఆమె శ్రీ నెహ్రూతో సరిహద్దు వివాద పరిష్కారాన్ని గురించి చర్యలు ప్రారంభిస్తారు.

నెహ్రూకు చౌఎన్-లై వద్దనుండి సందేశం

చైనా ప్రధాని చౌఎన్-లై వద్దనుండి ఒక సందేశాన్ని తీసుకొని వస్తున్నానని కూడా శ్రీ బెనర్జీ పత్రికా విలేకరులకు తెలిపారు

శ్రీ బెనర్జీ హాంకాంగ్‌లో బయలుదేరడానికిముందు, పత్రికావిలేకరులు ఆయనను కలుసుకుని. చైనాప్రధాని సందేశంలోని వివరాలు తెలుపగలరా అని అడుగగా ఈ విషయాన్ని గురించి తాను ఏమీ తెలపలేనని ఆయన అన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తపై కమ్యూనిస్టుల దాడి

భద్రాచలంవద్ద సంఘటన

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, జనవరి 9

భద్రాచలంలో పార్టీ సమావేశంలో హాజరై తనగృహానికి తిరిగి వెళ్లుతూ యున్న యిప్ప వీరయ్య అనే కోయకులానికి చెందిన కాంగ్రెసు కార్యకర్తను అదేకొత్తూరుగ్రామానికి చెందిన సీనం రాములు మరి 20మంది కమ్యూనిస్టుపార్టీకి చెందినవ్యక్తులు దారిలో తొన్న చేనులోదాగి హఠాత్తుగా మీద పడి కొట్టినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రభూమి, దక్కన్ క్రానికిల్ జాతీయ రక్షణనిధి వసూలైన విరాళాల మొత్తం రు. 1,92,996-38

కొలంబోప్రతిపాదనలపైచర్చలకు నేడే ఢిల్లీకి సిరిమావో ఆగమనం

ఎట్టి దాపరికాలులేకు డా సహృదయతతో సంప్రతింపులు జరపడానికి భారత ప్రభుత్వ సంసిద్ధత

న్యూఢిల్లీ, జనవరి 9

కొలంబో మహాసభ ప్రతిపాదనలను నిష్పక్షపాతంగా పరిశీలించాలనే పదుద్దేశంతో, సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకె ఆగమనంకోసమై భారతప్రభుత్వం నిరీక్షిస్తున్నదని అభిజ్ఞ వర్గాలవారు నేడు నేటిరాత్రి ఇక్కడ పేర్కొన్నారు

చైనా ప్రధాని చౌఎన్-లైతో కొలంబో ప్రతిపాదనలపై చర్చలు ముగించుకుని శ్రీమతి సిరిమావో నేడే ఢిల్లీ చేరుకోనున్నారు.

జనవరి 11 న తేదీ ఉదయమే ఆమె ఈ ప్రతిపాదనలపై ప్రధాని నెహ్రూతో చర్చలు ప్రారంభిస్తారు

కొలంబో మహాసభ ప్రతిపాదనలను గురించి భారతప్రభుత్వం కొన్ని స్పష్టీకరణలను కోరినది.

ముఖ్యంగా 1959 నవంబర్ 7 నాటి అధీన రేఖపై చైనావాదాన్ని సువిదితం చేయవలసిందిగా భారతప్రభుత్వం కోరింది.

సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో మహాసభ రాజ్యాలు చిత్తశుద్ధిపూర్వకంగా చేస్తున్న కృషిని విఘటంచేయడం భారతప్రభుత్వం అభిమతం కాదు. కాని, చైనా దురాక్రమణతో భారతప్రభుత్వం రాజీ పడడమనేది మాత్రంతక్కల్ల ఈ సందర్భంలో గమనించదగిన అంశ మేమంటే, ముందుగా దాడికి పూనుకొన్నది. చైనాయేఅన్న విషయ

శ్రీమతి సిరిమావో నేడు బాంకాక్ నుండి హాంకాంగ్‌కు బయలుదేరారు చైనా ఉపప్రధాని చూర్వలీ చెన్ యీ తదితర ప్రముఖులు ఆమెకు కాండన్‌లో వీడ్కోలు నిచ్చారు.

తన పర్యటన సఫలమైనందుకు శ్రీమతి సిరిమావో చైనా ప్రధానికి కృతజ్ఞత తెలిపారు.

నేడే ఢిల్లీకి ఆగమనం

శ్రీమతి సిరిమావో నేడే ఢిల్లీకి రానున్నారు. శుక్రవారం ఉదయమే ఆమె శ్రీ నెహ్రూతో చర్యలు ప్రారంభిస్తారు.

ఢిల్లీ పౌర సన్మానం

ఎర్రకోటలో ఆదివారంనాడు ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 9 (పి.టి.ఐ.)

కొలంబో సమావేశం ప్రతిపాదనలపై ప్రధాని నెహ్రూతో చర్చలు జరిపే నిమిత్తం యిక్కడకు వస్తున్న సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార నాయకే, ఐక్యరాజ్య రిపబ్లిక్ మంత్రి మండలి అధ్యక్షుడు అలిసాస్త్రి, ఘనా న్యాయశాఖ మంత్రి అసెంటే అఫారి యెట్టలకు ఆదివారంనాడు ఎర్రకోటలో పౌర సన్మానం జరుగుతుంది.

బుగాండా ప్రభుత్వం రాజీనామా చేయాలి

కొత్త పార్లమెంట్ సభ్యుల ఆదేశం

కాంపాలా, బుగాండ, జనవరి 9 (రాయిటర్)

బుగాండా ప్రధాని మైకేల్ కింటూ అయన ప్రభుత్వం రాజీనామా చేయాలని తాముకోరినట్టు కొత్తగా ఎన్నికైన బుగాండా పార్లమెంటు సభ్యులు నిన్న ఇక్కడ ప్రకటించారు.

బుగాండాలోని అశాంతి పరిస్థితులకు కింటూ ప్రభుత్వ విధానాలే కారణమని ఎన్నికైన సభ్యుల మండలి అధ్యక్షుడు టాస్‌లీ పై ప్రకటనను చేస్తూ అన్నారు

రక్షణ సామగ్రుల ఉత్పత్తి విస్తరణకు 10కోట్ల పథకం

శ్రీ చవాన్ ప్రకటన

కలకత్తా జనవరి 9 (యు. ఎన్, ఐ)

రక్షణ సామగ్రుల ఉత్పత్తి చేసే పారిశ్రామిక సంస్థల విస్తరణకు ఆధునికంగా రూపొందించడానికి 10 కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన పథకం అమలు జరుపుతున్నట్టు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ వెల్లడించారు చిన్న తరహా ఆయుధాల ఉత్పత్తితో సహారక్షణసామగ్రుల ఉత్పత్తికి సివిల్ పారిశ్రామిక సంస్థలను కూడా ఉపయోగించే విషయం పైతం పరిశీలనలో ఉన్నట్టు శ్రీ చవాన్ పేర్కొన్నారు.

అత్యున్నత పర్వత సీమలలో పోరాటపు ఎత్తుగడలకు ప్రాధాన్యంతో సైన్యాధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే నిమిత్తం మద్రాసు పూనా నగరాలలో రెండు నూతనసంస్థలమఏర్పాటుచేసినట్టు ఆయన పేర్కొన్నారు. హిమాలయ రణరంగాలలో ఇటీవలి అనుభవాల దృష్ట్యా ప్రస్తుతపు శిక్షణ పద్ధతులను మెరుగుపరచే నిమిత్తం ఈ చర్య గైకొనడం జరిగిందని నేడిక్కడ విలేఖరులతో ఇష్టాగోష్ఠి జరుపుతూ శ్రీ చవాన్ వివరించారు

ఆయుధ సహాయాన్ని అమెరికా నిరాకరించలేదు.

ఇండియాకు ఆయుధాలను సరఫరా చేయడానికి అమెరికా నిరాకరించిందన్న వార్తలను ఆయన ఖండించారు. ప్రతి దేశంలోనుప్రభుత్వాలనునిర్మించేవారు కొందరు ఉంటారని ఆయన పేర్కొన్నారు.

అమెరికా నుంచి సైనికశిక్షణ గరపే బృందం రానున్నదా అని ప్రశ్నించగా "లేదు" అనిఆయనసమాధానంఇచ్చారు. మన రక్షణావసరాలను అంచనా చేసే నిమిత్తం నిపుణుల బృందం మాత్రం రానున్నదని ఆయన అన్నారు.

సాంకేతిక సలహా దారులను పంపవలసిందని అమెరికాను కోరేశా అని ప్రశ్నించగా ప్రస్తుతానికి అ ప్రవక్తే ఉత్పన్నంకాలేదనీ క్లిష్టమైన పరికరాలే మైనా మనం పొందినప్పుడు మాత్రమె నిపుణులకై అభ్యర్థించ వలసి వస్తుందని ఆయనఅన్నారు. దేశంలో రక్షణ సామగ్రుల పరిశ్రమల విస్తరణకు కొంత సహాయం కోరామని ఆయన తెలిపారు.

యువజనుల ప్రశంసిస్తూ దేశఅవసరాలను తగట్టు ముందుకువచ్చి, సైనిక సేకరణ లక్ష్యాలను పూర్తిచేయటానికి తోడ్పడ్డారని ఆయన అన్నారు.

చంబీలోయలో కొన్ని చైనీస్ సైనికదళాలు కేంద్రీకృతమై ఉన్నాయనీ కొన్నిచోట్ల చైనీస్‌దళాలు పని

(మిగతా 6వ పేజీలో)

షోంబే పోరాటాన్ని విరమించగలడటు

బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన

లండన్, జనవరి 9

కటాంగా స్వతంత్ర ప్రతిపత్తికై జాను సాగిస్తున్న పోరాటాన్ని విరమిస్తున్నట్టు సూచిస్తూ ప్రెసిడెంట్ షోంబే ఒక ప్రకటన చేసారని బ్రిటిష్ ప్రభుత్వం నేడు పేర్కొన్నది.

ఎలిజబెత్‌విల్‌లో బ్రిటిష్ కన్సల్ అధికారి వివరించినట్టుచెప్పిన ప్రకటనలో షోంబే ఈ ప్రకటన చేసారని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఆక్రమణ ఖాళీచేస్తేనే చర్చల ప్రసక్తి

చౌఎన్-లైకి సమాధానంలో ప్రధానినెహ్రూ స్పష్టీకరణ

జనవరి 1నాటి లేఖ విడుదల

న్యూఢిల్లీ, జనవరి 9 (యు. యస్. ఐ. పి. టి. ఐ)

దురాక్రమణ దాష్టీకాలను, సైనికంగాను ఇండియాపై బలవంతంగా రుద్దే నిర్ణయాలకు భారతదేశం ఎన్నటికీ అంగీకరించదని యీ నెల 1వ తేదీన చైనా ప్రధాని చౌఎన్-లైకు వ్రాసిన లేఖలో ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

చైనా-ఇండియా సరిహద్దు వివాదానికి సంబంధించిన సమస్యలపై చర్చలు జరపడానికి ముందు 1952 సెప్టెంబర్ 8వ తేదీ నాటి పరిస్థితి పునరుద్ధరణ జరగాలని శ్రీ నెహ్రూ స్పష్టంగా పేర్కొన్నారు.

అసలరమైతే సరిహద్దు సమస్యను అంతర్జాతీయ న్యాయస్థానానికినివేదించడానికి సయితం ఇండియా సిద్ధంగా ఉన్నదని తాను పార్లమెంటులో సూచించినానని ప్రధాని పేర్కొన్నారు.

చైనా ప్రధాని గత డిసెంబర్ 30వ తేదీన వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీ నెహ్రూ ఈ లేఖ పంపారు.

భారత సేనలు యిప్పుడున్న స్థానాలలోనే ఉంటూ, సైనికుల ఉనికిపోరాడ, గస్తీ స్థావరాలు ఏర్పాటు యుద్ధఖైదీల మార్పిడి సమస్యలపై ఉభయ దేశాల అధికారులు తక్షణ సమావేశమై, చర్చలు జరపాలనే చైనా సూచనను ప్రస్తావించి, యీ కొత్త ప్రతిపాదన త్రిసూత్ర పథకంకంటే ఘోరమైనదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

సెప్టెంబర్ 8వ తేదీ తర్వాత జరిగిన దురాక్రమణను సంబంధించి తూర్పు మండలంలో 20 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగం, పశ్చిమ మండలంలో నాలుగు వందల చదరపు కిలోమీటర్ల ప్రాంతంపై ఇండియా హక్కును నిరాకరించడమే యిందుకు కారణమని అయన వివరించారు.

అసలు ఒక ప్రాతిపదిక ప్రకారం గురించి అంగీకారం లేకుండా పెనల జరపడం అవంగతమైన విషయమని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

కొలంబో సమావేశం ప్రతిపాదనలను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదని యీ విషయమై సిలోన్ ప్రధాని శ్రీమతి బండార్ నాయకే యీవారంలో ఢిల్లీకి వచ్చినపుడు ఆమెతో చర్చలు జరుపుతామని కూడా శ్రీ నెహ్రూ తెలియచేశారు.

చౌఎన్-లై లేఖ

1957 నవంబర్ 7వతేది నాటి అధీన ప్రాంత రేఖ ఆధారంగా ఉభయ పక్షాలు 20 కిలోమీటర్ల దూరం వెనుకకు తగ్గాలనే అక్టోబర్ 24 వ తేదీ నాటి తమ సూచన మరింత పరిశీలనకు మైనదని చౌఎన్-లై తన లేఖలో చెప్పారు.

1952 సెప్టెంబర్ 8 నాటి పరిస్థితిని పునరుద్ధరించాలని భారత ప్రభుత్వం పట్టుబట్టడం విచారకరమని చైనా ప్రధాని అన్నారు.

మునిసిపల్ కార్పొరేషన్‌లో ప్రత్యేక సంఘాలకు బదులు ఆరు స్థాయీ సంఘాలు

ప్లానింగ్‌శాఖ కార్యదర్శి సూచన

హైదరాబాదు, జనవరి 9 (ఏ.ఎస్.ఎస్.)

మదరాసు, బొంబాయి కార్పొరేషనులవలె హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కుగూడ ఎక్కువ సంఖ్యలో ప్రత్యేక సంఘాలకు బదులు చట్టబద్ధంగా ఆరు స్థాయీ సంఘాలను నియమించాలని ప్రభుత్వం సూచించినట్లు తెలిసింది.

ప్లానింగు సెక్రటరీ శ్రీ సి. నరసింహం కార్పొరేషన్ చట్టానికి కొన్ని సవరణలు సూచిస్తూ పంపిన నివేదికలో పై విధంగా స్థాయీ సంఘాల నిర్మాణాన్ని గూర్చి కూడా ప్రతిపాదించారు.

మైనర్ ఇరిగేషన్ పథకాల కేటాయింపు 50 శాతం హెచ్చింపు

నగరానికి వచ్చిన కేంద్ర మంత్రి ప్రకటన

హైదరాబాదు, జనవరి 9 (పి.టి.ఐ)

తృతీయ ప్రణాళికలో మైనర్ ఇరిగేషన్ పథకాల కేటాయింపును 50 శాతం హెచ్చించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినదని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామసుభగ్ సింగ్ నేడిక్కడ వెల్లడించారు.

దేశంలో ఆహారోత్పత్తిని హెచ్చించడానికి గాను మైనర్ ఇరిగేషన్ భూసార సంరక్షణ పథకం కేటాయింపులను హెచ్చించాలని జాతీయ అభివృద్ధి మండలి, ప్లానింగ్ కమిషన్ కూడా అభిప్రాయ పడ్డాయని శ్రీ రామసుభగ్ సింగ్ అన్నారు.

మైనర్ ఇరిగేషన్ వనరుల అభివృద్ధికి హెచ్చు కేటాయింపులతో పథకాలను సమర్పించాలని రాష్ట్రప్రభుత్వాలను కోరడం జరిగినదని కూడా ఆయన తెలిపారు.

దేశంలో అధికాహారోత్పత్తి అవసరం దృష్ట్యా, మూడవ ప్రణాళికలో మైనర్ ఇరిగేషన్ పథకాలకు కేటాయించిన మొత్తాలను ఒక సంవత్సరంలోనే పూర్తిగా వినియోగించినా అత్యంతరం లేదని, రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం తెలిపిందని ఆయన అన్నారు.

మూడవ ప్రణాళికలో రూపొందించిన పథకాల అమలు పూర్తయిన అనంతరం, రాష్ట్రాలు సమర్పించే కొత్త పథకాలనుకూడా కేంద్రంసామర్థ్యంతో పరిశీలిస్తుందని, వాటి అమలుకు అవసరమైన నిధులను కూడా కేటాయిస్తుందని శ్రీ సింగ్ అన్నారు.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా, వ్యవసాయోత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యతను యివ్వాలన్న విషయాన్ని జాతీయ అభివృద్ధి మండలి, ప్రణాళికా సంఘం అంగీకరించినవని అన్నారు.

వ్యవసాయోత్పత్తులను అధికం చేసేందుకై రూపొందించిన పథకాలను సమర్థవంతంగాను, త్వరితంగాను ఎలా అమలు పరుచాలన్న విషయమే ప్రధానంగా చీరిని కలవర పరుస్తున్నదని అన్నారు.

మైనర్ ఇరిగేషన్ పథకాలను, భూసార రక్షణ పథకాలను త్వరితంగా అమలు పరుచాల్సిన బాధ్యత యిప్పుడు రాష్ట్రాలపైన ఉన్నదని, ఈ సందర్భంలో ఆర్థిక సంబంధమైన లేదా యితరత్రా కలిగే ఎట్టి ఇబ్బందులనైనా పరిష్కరించేందుకు అవసరమైన సహాయాన్ని కేంద్రం యిస్తుందని శ్రీ సింగ్ అన్నారు.

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశ సమస్య

పశ్చిమజర్మనీ విదేశాంగ మంత్రి డాక్టర్ గెరార్ ఆశాభావం

బాన్, జనవరి 9 (రాయిటర్)

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరికకు సంబంధించిన సమస్యలన్నీ సమర్థవంతంగా పరిష్కారం కాగలవన్న నమ్మకం తమకు కుదిరిందని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి డాక్టరు గెరార్ స్రోడర్ నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

పంచాంగం

గురువారం

10-1-1963

శ్రీ శుభకృత్ సంవత్సర పుష్య బహుళ పాడ్యమి తెల్లవారు జామున 4-7 వరకు పునర్వసు సాయంత్రం 6-28 వరకు శేష వర్జ్యం ఉదయం 8-7 వరకు పునర్వర్జ్యం రాత్రి 2-36 మొదలు 4-14 వరకు. ఉత్తరాషాఢ కార్తె ప్రారంభం తెల్లవారు జామున 4-48 మొదలు

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు తేజి, పత్తి నూలు నిలకడ, నూనెదినుసులు తేజి, ధాన్యం, కిరాణాలు చురుకుగా ఉండును

రైతులకు:- బావులు తవ్వుటకు కోతలకు నూతన పనులు ప్రారంభించుటకు మంచిది.

మంచి చెడ్డలు:- అధికారులను చూచుటకు, మిత్రుల సహాయం పొందుటకు వృత్తి వ్యాపారాలకు, యంత్రములు కొనుట, అమ్ముటకు. డబ్బు లావాదేవీలకు శుభకార్య నిర్ణయాలకు, స్త్రీకృత్యేషన్ కూ అనుకూలము.

అదృష్ట సంఖ్యలు:- 9-6-1

ఆంధ్రభూమి

గురువారం 10 జనవరి, 1963

బండారనాయకే రాక

శ్రీమతి సిరిమావో బండారనాయకే నేడు న్యూఢిల్లీ వస్తున్నారు. చైనా పర్యటన ముగించుకుని, పెకింగ్ నియంతల అంతర్యాన్ని కొంత వరకూ అవగాహన చేసుకుని, తదుపరి మంతనాల కోసం ఆమె ఢిల్లీ చేరుకుంటున్నారు. ఆమె వచ్చిన రోజుననే ఘనా ప్రతినిధి కూడా వస్తున్నారు. శనివారంనాటికి ఈ జిప్టు ప్రతినిధి కూడా వచ్చి చేరుకుంటారు. పెకింగ్ వెళ్లిన శ్రీమతి సిరిమావోకు ఘనమైన సత్కారం లభించడమే కాక. ఆమెరాక చాలా విజయవంతమైనదని పెకింగ్ లోని "పీపుల్స్ డెయిలీ" పత్రిక వేనోళ్ల శ్లాఘించింది. ఆసియా-ఆఫ్రికా సమైక్యతకోసం ఆమె శాంతి ప్రతిపాదనలు ఎంతో ఉపయోగ పడతాయని ఆ పత్రిక ప్రచారం.

దారుణమైన దురాక్రమణ జరిపిన తర్వాత, ఆఫ్రికా-ఆసియా రాజ్యాల సమైక్యత అంటూ పెకింగ్ విపరీతంగా ప్రచారం చేస్తున్నది. ఆ మాయోపాయంలో చిక్కుకోకండా ఉండడం మన ప్రథమ కర్తవ్యం. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ కూడా అలాంటి నినాదాన్నే లేవదీసి, తన సామ్రాజ్య తత్వాన్ని మరుగు పరచడానికి ప్రయత్నించింది. "ఆసియా, ఆగ్నేయాసియా సహ పురోభివృద్ధి"— అంటూ ఆకర్షణీయమైన నినాదమిచ్చి, యూరప్ నూ, ఆసియా రాజ్యాలనూ విడదీసి పరస్పరం ద్వేషభావాన్ని పెంచి, తమ సబ్బం గడుపుకోవడానికి ప్రయత్నించింది. అలనాడు జపాన్ దురాక్రమణవల్ల చితికి శిథిలమైపోయిన చైనా, నేటి కమ్యూనిస్టు హయాంలో అదే పద్ధతి అవలంబించడానికి చేసే ప్రయత్నాలు చూస్తూంటే. సామ్రాజ్యవాద దేశాలన్నింటిదీ ఒకే బాణీ అనిపిస్తుంది. అందువల్లనే మనం మరీ జాగ్రత్తగా మెలకువగా ఉండాలి. ఈ తరుణంలో ప్రాక్పశ్చిమ విభేదాలు తీసుకురావడం దుర్గుద్దేశ పూర్వకం

ఇంతకూ- శ్రీమతి సిరిమావో పర్యటన ఫలితం పెకింగ్ వెళ్లి సాధించిన దేమిటంటే అది సూక్ష్మ పరిశీలనకు నిలవదు. కొలంబోలో సమావేశమైన పెద్దల సూచనలకు నిర్మాణాత్మకంగా పతిస్పందించామని పెకింగ్ పెద్ద ప్రచారం చేస్తున్నది కొలంబో రాజ్యాల ప్రతిపాదనలేమిటి? వాళ్లు చాలా జాగ్రత్తపడి పెకింగ్ నియంతల అభిప్రాయాలకు అనుగుణంగా ఉండే కొన్ని ప్రతిపాదనలు తయారు చేశారు. వాటిని యథాతథంగానైతే ఇండియా నిరాకరిస్తుందని పెకింగ్ కు తెలుసు అందుకే ముందరి కాళ్లకు బందం వేసినట్లు. రాజీ ప్రతిపాదనలను సూత్రప్రాయంగా తామంగీకరిస్తున్నట్లు మావో సే-టుంగ్ ప్రభృతులు ప్రచారం చేస్తున్నారు. బాహ్యదృష్టికి చూస్తే. మన సెప్టెంబరు 7వ తేదీ సూచనలను సమర్థిస్తున్నట్లు కనబడినా, నిజానికవి పెకింగ్ షరతులను సమర్థిస్తున్నవి. చైనా ప్రతిపాదిస్తున్న 1959 అధీనశ్రేణి వాదాన్ని సైతం ఆశీర్వదిస్తున్నవి.

చైనా నియంతలు తమ యుద్ధాన్ని రణరంగం నుండి ప్రచార రంగంలోకి ఫిరాయించారు. అధీన శ్రేణికి యిరవై కిలోమీటర్లు వెనక్కు తగ్గుతామంటే, సెప్టెంబరు 7 అని ఇండియా అంటున్న వాదనను అంగీకరించినట్లే అంటున్నారు. ఐతే అందులో ఒక తిరుగుడుంది. కొలంబో రాజ్యాల ప్రతిపాదనల ప్రకారం అలా చైనా ఖాళీ చేసిన ప్రాంతాన్ని మనం ఆక్రమించుకోలేము. లడక్ లో 40 స్థావరాలపైన మన హక్కును కోల్పోయినవారమవుతాము. మనం పట్టుబడుతున్నది ఒక సాధారణ అంతర్జాతీయనైతిక సిద్ధాంతం. దురాక్రమణదారు ముందు తన దురాక్రమణను ఖాళీ చేయాలి. అప్పుడుకాని ఏ విధమైన సంప్రదింపులకూ వీలుండదు. కొలంబో రాజ్యాల వారు అలాంటి పరిస్థితి గురించి పట్టుపట్టడానికి బదులు, చైనాను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి ప్రయత్నాలకు సహాయం చేయడానికి ఇండియా సంసిద్ధంగా ఉంటే, తన వేలితో తన కన్ను పొడుచుకున్నట్లే అవుతుంది.

ఇండియా వచ్చిన శ్రీమతి బండారనాయకే ఆ వాస్తవికతను గుర్తించి, పెకింగ్ నుండి కొంతలో కొంత సుముఖమైన ప్రతిపాదనలను తెస్తే సానుభూతితో పరిశీలించడానికి మన కేంద్ర ప్రభుత్వానికి ఆస్కారం ఉంటుంది; అలా కాకండా పాతపాటనే పాడడానికి ప్రయత్నిస్తే, కొత్త సంప్రదింపులకు ప్రాతిపదిక ఏమున్నదో తెలియదు కాని. పెకింగ్ నుండి సామరస్య పూర్వకమైన కొత్త ప్రతిపాదనలు ఆమె తీసుకు వచ్చారనుకునేందుకు కూడా అస్కారం లేదు పెకింగ్ నియంతలు విజయ గర్వోద్వేగంలో ఉన్నారు. తమ పట్టుదల నెగ్గాలనే అహంకార మొక్కటే వారిలో ద్యోతకమవుతున్నది. అంచేత శ్రీమతి బండారనాయకే కృషికీ చిత్తశుద్ధికీ మనం ఎంత స్వాగతం పలికినా. మూల సిద్ధాంతాలను మాత్రం మనం వదులుకోలేము. వాటిని వదులుకున్నవాడు అత్యంత న్యాయమైన మన ప్రాతిపదికే జారిపోతుంది.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను పెకింగ్ నియంతలు ఎంతో నేర్పుగా తమ ప్రచారానికి వాడుకుంటున్నారు. ఐనా మనం కంగారు పడవలసిన అవసరం లేదు. "విన దగు నెవ్వరు చెప్పిన- వినినంతనె వేగపడక వివరింప దగున్" అన్నట్లు, బండారనాయకే మధ్యవర్తిత్వాన్ని మనం శ్రద్ధాసక్తులతో విన్నప్పటికీ, మన భూభాగంపైన హక్కును మాత్రం వదులుకోలేము. ఆ విషయంలో రాజీగాని, మెత్తదనంగాని అసలు పనికిరావు మెత్తదనం ప్రదర్శించాడూ. అరేబియా ఒంటె సామెతగా మన ఉత్తర సరిహద్దులను చైనావాడు క్రమక్రమంగా కబళిస్తాడు.

రాజకీయ పర్యావలోకనం

రక్షణ కృషి: ప్రతిపక్షాల పాత్ర

ఆంధ్రప్రదేశ్ లో రక్షణకృషి చురుకుగా కొనసాగుతున్నది రక్షణనిధికి విరాళాలు తెలంగాణాలోనూ, ఆంధ్ర ప్రాంతంలోనూ కూడా విరివిగా వస్తున్నాయి. అయితే విరాళాల సేకరణ ప్రధానంగా మంత్రులు, జిల్లాస్థాయి అధికారుల ద్వారానే జరుగుతున్నది రాజకీయ సంస్థలూ కాంగ్రెస్ పార్టీతో సహా రాజకీయ పార్టీల సభ్యులూ. తమ తమ పార్టీ లస్థాయిలో చేస్తున్న దేమిటి అన్న దే ప్రశ్న. ముఖ్యంగా కాంగ్రెస్, ఇతర పక్షాలవారు దేశరక్షణ పెంపుదలకు చేసున్న దేమిటి?

జాతీయరక్షణనిధికి విరాళాల సేకరణలో ప్రతి. జాలు చేస్తున్నది ఆచరణలో ఎక్కువ కన్పించడంలేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల అనేకసార్లు హెచ్చరించారు. రక్షణ దళాలలో చేరవలసినదిగా ప్రజలను పోత్సహించడంలాంటి ఇతర కలాపాలలో వారుఎట్టిపాత్రవహిస్తున్నారేమో తెలియదు.

జాతీయరక్షణ పార్టీ వ్యవహారం కాదన్న పక్షాన్ని ప్రతిపక్షాలు గుర్తించాలి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ యీ విషయంలో ప్రధాన బాధ్యతను నిర్వహించవలసి ఉన్న మాట నిజమే. అందువల్ల కాంగ్రెసు పార్టీకి మంచి ప్రచారం, నిర్వహించినదానికి పేరు ప్రతిష్టలూ కావడం సహజం. ఇతర పార్టీలుకూడా తమ ప్రయోజనాల దృష్ట్యానైనా యీ విషయంలో ఎక్కువ శ్రద్ధాసక్తులు ప్రదర్శించి తమ శక్తిసామర్థ్యాలను ఆచరణరీత్యా చూపించాలి. మన దేశచరిత్రలోని ప్రస్తుత విషమఘట్టంలో ప్రతిపక్షాలు తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించకపోతే వారికభివ్యక్తి సంశయాస్పదమే.

ప్రతివ్యక్తి తన ఆదాయంలో పదవ వంతు జాతీయ రక్షణనిధికి విరాళమివ్వాలని ఆంధ్రప్రదేశ్ న్యాయ, సమాచార శాఖల మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు చేసిన సూచనకు కేంద్ర దేశీయాంగశాఖ మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి హర్షామోదాలుప్రకటించారు. "విజయ పథకాల" అమ్మకం గురించి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన సూచన కూడ మంచిదే రాష్ట్రవ్యాప్తంగా వాటి అమ్మకాన్ని ప్రోత్సహించాలి.

హైదరాబాదు నగరంలో పౌరులకోసం ఏర్పాటు చేసిన రైఫిల్ శిక్షణ కోర్సు ప్రజాభిప్రాయ పాందకపోవడం ఆశ్చర్యకరంగాఉన్నది. ఇప్పటికి 15 లేక 16 మంది మాత్రం ఆ కోర్సులో చేరారని, తొమ్మిది లేక పదిమంది మాత్రమే శిక్షణ తరగతులకు హాజరవుతున్నారని తెలుస్తున్నది. ఇట్టి ముఖ్యమయిన పథకాలకు తగినంత ప్రచారం లేకపోవడం వాటి ప్రాముఖ్యాన్ని ప్రజా సామాన్యానికి వివరించి చెప్పకపోవటం దురదృష్టకరం ఈఅవకాశాన్ని వినియోగించుకోడానికి ఎక్కువమంది ముందుకు రాకపోవడానికి కారణం యీ పథకాల ప్రయోజనాలు ప్రజా సామాన్యానికి పరిపూర్ణంగా తెలియక పోవడమే.

దురదృష్టవశాత్తూ మన దేశంలో పథకాలన్నీ, జాతి శ్రేయస్సుకూ, దేశ భద్రతకూ, అత్యవసరమయినవిసైతం, అధికార యంత్రాంగం ద్వారానే నిర్వహించడం పరిపాటి అయిపోయింది, అంటే ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ విధి బాధ్యతలను గుర్తించడం లేదని అర్థం అవుతుంది. లేక తమకు కావాల్సిన ప్రతిదానికి ప్రభుత్వంమీద ఆధారపడే అలవాటును ప్రజలు ఇంకా విడవాడలేదని అనుకోవాలి

స్వయంసేవాకారం మన ప్రజలలో బాగా పెంపొందలేదంటే, అధికార యంత్రాంగం ప్రజల పట్ల అధికారదర్పాన్ని హెచ్చుగా ప్రదర్శించడమే కారణం దాని ఫలితంగా ఏ విషయంలోనూ చొరవ తీసుకోడానికి ప్రజలు వెనకాడుతున్నారు? ఈ అత్యవసర పరిస్థితిలో నైనా అటు అధికారుల మనస్తత్వంలో తీవ్రమైన మార్పువచ్చి ప్రజాసామాన్యం కంటె తాము అధికులమన్న భావాన్ని విడవాడి ఇటు ప్రజలలో ఆత్మవిశ్వాసం పెంపొందితే ఉభయతారకంగా ఉండడమేగాక దేశానికి శాశ్వతమయిన మేలు చేకూరగలదు.

గ్రామ వలంటీరు దళం

జనవరి 26వ తేదీన ఆంధ్రప్రదేశ్ అంతటా గ్రామ వలంటీరు దళ పథకానికి ప్రారంభోత్సవం జరుగుతుంది నగరాలలో నెలకొల్పనున్న హోంగార్డు దళం వలెనే గ్రామాలలో. ఈ వలంటీరు దళాలు పనిచేస్తాయి ఎట్టి అవాంతర పరిస్థితినైనా నాపదుర్కోడానికి జాతిని సిద్ధంచేసి ప్రజల ధైర్య సాహసాలను పెంపొందించడానికి నిర్వహించే కృషిలో భాగంగా నెలకొల్పే పౌర రక్షణ వ్యవస్థలో ఆ రెండూ భాగాలు.

పంచాయతీరాజ్య సంస్థలు-గ్రామ పంచాయతీల దగ్గరనుండి జిల్లా పరిషత్తుల వరకూ-గ్రామ వలంటీరు దళం నిర్మాణ నిర్వహణల అదనపు బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలి. ఒక్క ముక్కలో చెప్పాలంటే అధికారాహోత్పత్తి, పనులులేనివారికి ఉపాధికల్పనకోసం గ్రామాభివృద్ధి కార్యక్రమాలు గ్రామ ప్రజల ఉమ్మడి ప్రయోజనాల పెంపుదల, వివిధ కార్యక్రమాలకు మహిళల సమీకరణల వంటి ప్రస్తుత కార్యక్రమాలను తీవ్రతరం చేయటం వాటి బాధ్యత అన్నమాట. వలంటీరు

రచన

సి. వి. హెచ్. రావు

దళంవారు నిర్వహించవలసిన ముఖ్యమైన బాధ్యతలలో పైవి కొన్ని.

నిరాధారమైన వుకార్లను ఖండించి, యుద్ధ కృషికి సంబంధించిన తాజా సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజెప్పడం అదనపు బాధ్యత గ్రామాలలో నెలకొల్పనున్న రక్షణ శ్రామిక బ్యాంకు పథకం స్థూలంగా చూస్తే గ్రామాభివృద్ధి కార్యక్రమ విస్తరణే అనాలి. చిన్నతరహా నీటి పనులు బాగు చేత, గ్రామ రోడ్ల నిర్మాణం, చెట్లను నాటడం, పాలు గట్ల బాగుచేత మొదలైనవి ఆపథకం ద్వారా నిర్వహిస్తారు. ఈ బ్యాంకు "మూలధనం" గ్రామప్రజల "శ్రమదానం" లేక శ్రమదానానికి అనుమతులైనవారిచే నగదు విరాళాలు. ఈ కార్యక్రమాలన్నీ సమర్థవంతంగానిర్వహించడానికి గ్రామపంచాయతీ, పంచాయతీసమితి, జిల్లాపరిషత్ స్థాయిలో శక్తివంతమైన వ్యవస్థా నిర్మాణం అత్యవసరం.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్తు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్య పరిషత్తుకు డిసెంబరు రెండవతేదీన ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షత క్రింద నెలకొల్పిన అఖిలభారత పంచాయతీ పరిషత్ కృషితో తన కృషిని సమన్వయపరుస్తూ యీ పరిషత్తు పని చేస్తుంది.

ఈ పరిషత్ అనధికారసంస్థ పంచాయతీరాజ్య సంస్థల వివిధ స్థాయిలలోను వివిధ కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులకు ఇది ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఆయా సంస్థల అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, పంచాయతీ రాజ్య కలాపాలను నిర్వహించే అనధికారులకు, ప్రభుత్వానికీ అనుసంధాన సంస్థగా పనిచేస్తుంది. పంచాయితీరాజ్య పథకం నిర్వహణలో అవసరమైన మార్పులు, అభివృద్ధి చర్యల విషయంలో యీ సంస్థ ప్రభుత్వానికి సలహాలనిస్తుంది:

ప్రజాస్వామిక వికేంద్రీకరణ కలాపంలో పంచాయతీ రాజ్య పథకం ఒక ప్రయోగం. స్వయంసేవ, స్వీయాభ్యున్నతుల అవసర, ప్రాముఖ్యాలను ప్రజలకు వివరించడానికి యీ పరిషత్తు ఒక సాధనం. కాన యీ సంస్థ తన మీద చాలా ఆవశ్యకమైన పంచే తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించినట్లైతే పంచాయతీ రాజ్య పథకాన్ని మెరుగు పరచడంలోనేగాక, పథక నిర్వహణలో ఎదురైన అనేక లోపాలను తొలగించడానికి ప్రముఖ సాధనంగా ఉపకరించగలదు. ప్రభుత్వం పరిషత్తు కార్యకలాపాలలో జోక్యం కలిగించుకోకుండా ప్రయోజనకరమైన పాత్ర వహించడానికి అవకాశం కల్పిస్తుందని ఆశించబడుతున్నది.

మూడేండ్ల క్రిందట పంచాయతీ రాజ్య పథకం అమలు పరచినవాటి ఉత్సాహం గ్రామప్రజలలో ఈనాడు కన్పించడం లేదని శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ పరిషత్తును ప్రారంభిస్తూ అన్నారు. అనేక సమితులలో స్థానికంగా గ్రామ కార్యకలాపాలకు విరాళాలు సేకరించడమే కష్టమైపోతున్నది నిర్మిత కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వగ్రాంట్ల మీద ఆధారపడే మన స్వత్వం సమితులలో ఎక్కువగా కన్పిస్తున్నది. పంచాయతీరాజ్య పథకం మరొక ప్రభుత్వం శాఖవలె పనిచేస్తున్నదన్న భావం కల్గుతున్నదని, అదే నిజమైతే విచారించదగ్గ విషయమనీ ఆయన అన్నారు

ముఖ్యమంత్రి చెప్పినదే జరిగితే అది అతిపాదసంఘటనే. ప్రజాస్వామిక వికేంద్రీకరణ సిద్ధాంతానికి అపజయం చేకూరగలదు. కొత్తగా నెలకొల్పిన పంచాయతీ పరిషత్తు చురుకుగానూ, సమర్థవంతంగానూ పనిచేస్తే జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులు సభ్యుల మధ్య రాష్ట్రీ జిలా సమితుల స్థాయిలలో తరచుగా సమావేశాలను ఏర్పరచి సభ్యులు పరస్పరాభిప్రాయాలు వ్యక్తం చేసుకోవడానికి అవకాశం కల్పించడం ద్వారా గ్రామ పథకాలు ఉత్సాహాన్ని ఇనుమడింపచేసి యీ కృషి లో విశేషంగా పాల్గొనేటట్టు వారిని ప్రోత్సహించగలదు. వివిధ పంచాయతీ సమితులు పంచాయతీలు నిర్వహిస్తున్న కృషికి త్వరలో ప్రారంభించనున్న "పంచాయతీరాజ్" పత్రిక ద్వారా విశేష ప్రచారాన్ని కల్పించగలదు.

బియ్యం సరఫరా: స్వయంసమృద్ధి సాధన

బియ్యం సరఫరాల విషయంలో దేశాన్ని స్వయంసమృద్ధం చేయడంలో ఆంధ్రప్రదేశ్ వహిస్తున్న పాత్రను కేంద్ర ఆరోగ్య వ్యవసాయశాఖల మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి, తదితరులు యీమధ్య పథకం సందర్శించారు. ఈవిషయంలో ఆంధ్రప్రదేశ్ ఇదివరకుకూడా విశేష ప్రశంసలను పొందింది. ఇతరులు ఆశించిన మేరకు ఆంధ్రప్రదేశ్ తన శక్తిసామర్థ్యాలను నిలబెట్టుకొని మాట దక్కించుకున్నది. యీ సంవత్సరం ఉమ్మడి నిలవలకు గాను రెండున్నర లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేయాలన్న లక్ష్యాన్ని దాదాపుగా సాధించింది.

ఈ సందర్భంలో కొన్ని ముఖ్యాంశాలను గుర్తించుకోవాలి వానిలో కొన్ని స్వల్పకాలిక మయినవి. మరికొన్ని దీర్ఘకాలిక మయినట్టివి. ఆంధ్రప్రదేశ్ను కేంద్రం నిర్ణయించిన బియ్యం కొనుగోలు ధరలు సంతృప్తికరంగా ఉన్నాయాలేక వాటినిసవరించాలాఅన్న విషయం తక్షణమే పరిశీలించాలి. ఈ సంవత్సరం నిర్ణయించిన ఆధరలు గత మూడేళ్ళలోని ధరల సగటుధర ఆధారంగా నిర్ణయిస్తే న్యాయం అనగటు ధరకంటే తక్కువగా ఉండే ధరలను సవరించి, సప్లై చేసిన వరుకుకు అదికారీత్యా నిర్ణయించిన ధర వచ్చేటట్లు చూడాలి. ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు ధర అంతకంటె తక్కువ కాకూడదు, దానితో బాటు సాధారణవాడకం దారులకు విక్రయించే బియ్యం ధరలు పెరగకుండా చూడాలి,

ఈరెండున్నర లక్షలటన్నుల బియ్యం సేకరణ మిల్లర్లనే వదిలివేస్తే, వారు ఆ అవకాశాన్ని దుర్వినియోగ పరచి రైతులకు చెల్లించే ధరతగ్గించి వాడకం దార్లకు అమ్మే బియ్యం ధరను పెంచే సావకాశం ఉన్నది. అటు రైతుల యొక్క, ఇటు వాడకందార్ల పాట్లమీద కొట్టి దళారులు అధిక లాభాలు గుండజానికి అవకాశం లేకుండా చేయ్యటం అత్యవసరం. బియ్యం సేకరణ కార్యక్రమం వచ్చే సంవత్సరం కూడ కొనసాగే అవకాశం కన్పిస్తున్నందున ప్రభుత్వమే బియ్యం సేకరణ ఏజెన్సీని నెలకొల్పడం అవసరం.

దూరదృష్టితో ఆలోచిస్తే వ్యవసాయోత్పత్తుల పెంపుదల కృషిలో ఆంధ్రప్రదేశ్ పూర్తి పాత్రను నిర్వహించాలంటే. నాగార్జునసాగర్-ప్రాజెక్టు పూర్తయినంత త్వరలో పూర్తయేటట్లు చూడవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉన్నది. ఆ ప్రాజెక్టు ఏక మొత్తాన దేశం యొక్క బియ్యపు అవసరములను తీర్చగలదు ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లాలో అమలు జరుగుతున్న సాంద్ర వ్యవసాయవిధానాన్ని తూర్పు గోదావరి కృష్ణా. గుంటూరు నిజామాబాదు. వరంగల్ జిల్లాల వంటి ఇతర జిల్లాలకు విస్తరింపజేయడానికి ఆర్థికసహాయాన్ని సమకూర్చాలి.

శ్రీ యస్. కె. పాటిల్ అన్నట్లు ఆంధ్రప్రదేశ్ లో భూములు మునిచివి. రైతులు కష్టపడుతారు. తెలివైనవారు ఎక్కువ పంట పండించాలన్న ఉత్సాహం కలవారు. ఐతే విస్తరణశాఖ ప్రభుత్వ వ్యవసాయశాఖ నుంచి సముచితమయిన సలహాలు, సాంకేతిక తదితర సహాయాలు సమయంలో లభించాలి

ఈ విషయాలలో నిర్ణయాలుచేసి వ్యవసాయోత్పత్తుల కార్యక్రమాలు విజయవంతం కావడానికి అవసరమయిన నిధులు సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడి ఉంటున్నది. అందుకు కేంద్రం అంగీకరించింది. అంగీకరిస్తుంది కాని వెంట వెంటనే చర్యలు తీసుకోరు అదొక వ్యవసాయోత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని విలుసార్లు హెచ్చరికలు చేస్తూనే, త్వరత్వరగా పనులు జరిగేటట్లు చూడాలన్న ఆదుర్దాగాని ఆసక్తిగాని కేంద్రానికి లేకపోవడం శోచనీయం, పథకాల మంజూరులోనూ నిర్వహణలోనూ "రెడ్ టేపు" (ప్రభుత్వం జాప్యం) ఇంకా ఏమీ తగ్గలేదని చెప్పాలి.

దక్షిణ ప్రాంతంలోని రూట్లలో కొత్తరకం విమానాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ వారు. బొంబాయి, హైదరాబాదు. బెంగళూరు కోయంబత్తూరు-బెంగళూరు. మద్రాస్—బెంగళూరు, హైదరాబాదు-బొంబాయి మార్గాలలో నేటినుండి ఫోక్కర్ ఫ్రెండ్ షిప్-యఫ్-27 రకం విమానాన్ని ప్రవేశపెడుతున్నారు.

హాలెండులోని ఫొక్కర్ విమానాల ఫ్యాక్టరీలో తయారు చేసిన ఈ కొత్తరకం ప్రయాణికుల విమానాన్ని డకోటా సర్వీసుల స్థానే ప్రవేశ పెడతారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజరు శ్రీ యస్ మల్లిక్ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ. మార్చి నెలాఖరులోగా మరో మూడు ఈ కొత్తరకం విమానాలు ఇక్కడకు చేరుకోనున్నవని, వాటిని దక్షిణ ప్రాంత రూట్లలో ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ పది ఫోకర్ ఫ్రెండ్ షిప్ విమానాలు 13 సైకామోర్ విమానాలు కొనుగోలు చేస్తుందని అన్నారు.

ఈ కొత్తరకం విమానం నేటి ఉదయం బొంబాయి నుండి ఇక్కడకు వచ్చింది.

బేగంపేటనుండి ఈ విమానం, బయలు దేరినప్పుడు అక్కడ కేంద్రపౌర విమానయాన శాఖ ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్, రాష్ట్ర రవాణా, కార్మికమంత్రి శ్రీ వి. విగురుమూర్తి, సమాచార, న్యాయశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, రాష్ట్ర పరిషత్తు అధ్యక్షుడు కార్యదర్శి నగర మేయర్ శ్రీమతి సుముదినిదేవి రూడా హాజరైనారు

ఈ విమానంలో పత్రికా విలేకరుల బృందాన్ని తీసుకొని బెంగుళూరుకు బయలు దేరింది.

ఈ విమానానికి రోల్స్ రాయిస్ టర్బోప్రాప్ ఇంజన్లను అమర్చారని, గంటకు 240 మైళ్ళ వేగంతో యిది పోగలదని, శ్రీ మల్లిక్ పత్రికా విలేకరులకు తెలియ చేశారు.

"కారవెల్ విమానాలను కొనే ప్రతిపాదనను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అనుకున్న ప్రచారం ఈ విమానాలను కొనుగోలు చేసి నప్పటికీ విదేశాల నిమిత్తం 20 డకోటా విమానాలను పంపగలమని శ్రీ మల్లిక్ అన్నారు.

ప్రయాణీకుల సౌకర్యార్థం యిఫ్-27 విమానంలో ఎయిర్ కండిషనింగ్ ఏర్పాట్లు చేయడమే గాక, ఎటువంటి అడ్డంకులు లేని విధంగా, విమానగవాక్షములమండి ప్రకృతి రమణీయ దృశ్యాలను వీక్షించడానికి అనువుగా ఏర్పాట్లు చేసారని. అంతేగాక ఈ విమానం గాలిలో నిలకడగా పోగలదని ఆయన అన్నారు.

"ఫ్యూయల్ లేజ్" "లెవెల్ సు" తక్కువ మట్టంలో ఏర్పాటు చేసినందున, నేలపైన విమానాన్ని అదుపులో పెట్టడానికి అయ్యే కాల పరిమితి చాలా వరకు తగ్గుతుందని, అంతేగాక త్వరితంగా విమానం చుట్టు తిరగడానికి అవకాశం ఉటుందని శ్రీ మల్లిక్ అన్నారు.

"ఫోం రబ్బరు" తో సీట్లను అమర్చడం జరిగిందని 36 నుండి 40 మంది ప్రయాణీకులు కూర్చుండేందుకు అనువుగా మార్చడానికి వీలుగా ఈ సీట్లను అమర్చారని, ప్రయాణీకుల సామానులను ఉంచేందుకు మూడు బ్యాగేజి బూట్లను ఏర్పాటు చేసారని జనరల్ మేనేజరు అన్నారు

ప్రయాణీకులు బాగా సిగరెట్లు మొదలైనవాటినుండి వచ్చేపొగ కైటికి పోయేందుకు వెంటిలేషన్ సౌకర్యాలు కూడా ఉన్నాయని అన్నారు.

దీనిలో అమర్చిన "రాడార్ పరికరాల" వల్ల సురక్షిత ప్రయాణీకులకు వీలుంటుందని, దీనివల్ల వాతావరణ పరిస్థితులను, గాలిపాటును ముందుగా గమనించి, విమానాన్ని సురక్షితంగా నడుపవచ్చునని ఆయన అన్నారు

డకోటా విమానాలకు మారుగా ఈ విమానాలను ప్రవేశపెట్టారని, డకోటాలు దిగే విమానాశ్రయాలన్నిటిలోను ఈకొత్తరకం విమానం దిగగలదని అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 9 (పి.టి.ఐ.)

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం జనవరి 17వ తేదీకి బదులు జనవరి 15న తేది నుంచే ప్రారంభం కాగలదని నేడిక్కడ ప్రకటించారు.

వైద్యకళాశాల మహిళా హాస్టల్

తిరుపతిలో కేంద్ర మంత్రిచే శంకుస్థాపన

తిరుపతి జనవరి 9 (పి.టి.ఐ)

కేంద్ర ఆరోగ్య మంత్రిణి డాక్టరు సుశీలా నయ్యర్ హాస్టల్ జీవిత ప్రాముఖ్యాన్ని గురించి చెపుతూ, క్రమ శిక్షణాయుత ప్రవర్తనను పెంపొందించడానికే గాక, బోధనా సౌకర్యాన్ని కూడా కల్గించే ఉద్దేశ్యంతోనే వీటిని నెలకొల్పడం జరుగుతున్నదని అన్నారు.

తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల స్త్రీల హాస్టల్ భవనానికి ఆమె నిన్న శంకుస్థాపన చేస్తూ, ప్రజాసేవకు తమ జీవితాలను అంకితం చేసిన ఆదర్శవంతులైన అధ్యాపక బృందం ఉండటం చాలాఅవసరమని వారు విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండగలరని అన్నారు

కన్యాగురుకులానికి ముఖ్యమంత్రి రాక

హైదరాబాదు, జనవరి 9 (ఏ.ఎన్.ఎస్)

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఈనెల 7వ తేదీన బేగంపేటలోని కన్యాగురుకులము, "దేవీ ఆశ్రమా"న్ని, సందర్శించారు.

ఆశ్రమ విభాగపు అధ్యక్షులు డాక్టరు జి.యస్. మేల్కోటె ఎం. పి., ఆశ్రమ విభాగపు ఉపాధ్యక్షులు శ్రీ తోళ్ళశ్రీలాల్జీ కపాడియా విద్యాలయ విభాగపు ప్రెసిడెంటు డాక్టర్ శ్రీమతి సుమిత్రాబాయి శ్రీఖండే, స్థానక కార్యదర్శి శ్రీ మోహన్ శంకర్ థాకర్, ప్రిన్సిపాల్ శ్రీమతి సుశీలాదేవి కపాడియా, హెడ్మాస్టరు శ్రీ వి. హనుమంతరావు ముఖ్యమంత్రికి స్వాగతమిచ్చి పుష్పమాలాలంకృతులనొనర్చారు.

కన్యా గురుకులంలో అన్ని వర్గాలకు చెందిన 400 మంది విద్యార్థినులు ఉన్నారు. వీరిలో అధిక సంఖ్యాకులు హరిజనులు. ఆశ్రమ విధానంలో వీరికి పది సంవత్సరాలుచాలా మెట్రిక్యులేషన్ స్థాయి సామాన్య విద్యను గరపడమే కాక పురంధ్రీ బాధ్యతలలో కూడా వారికి శిక్షణ నిస్తారు విద్యార్థినులకు వంటచేయుట, వ్యాయామం, ఆయుధాలను ఉపయోగించడం మున్నగు వానిలో శిక్షణ నిస్తున్నారు.

డాక్టరు సుమిత్రాబాయి గురుకులపు నివేదికను చదివి ఈసంస్థచేస్తున్న కార్య కలాపాలను ముఖ్యమంత్రికి వివరించారు.

అది చేస్తున్న సేవకు గురుకులాన్ని దానిని నిర

రైతు రాజ్యం

అధికాహారోత్పత్తికి రైతుల కృషి

పల్లెటూళ్లకు కళాకాంతులనిచ్చి రైతాంగానికి సంతృప్తిని పంటోపాన్ని కలుగజేసే సంక్రాంతిపండుగ వచ్చేవేళ ఇది. కొత్తధాన్యం కొత్తచెరకు, కొత్త బెల్లం, కొత్తపసుపు వచ్చే పండుగ నిజంగా రైతుల పండుగే. వ్యవసాయపనులు ముగిసి రైతులు తీరికగా వుండే సుభిక్షకాలమైనా దండిగా పండించి దేశాన్ని నిండుగా చేయవలసిన అవాంతర స్థితిలో వున్నాము గనుక అధికోత్పత్తి ఇతోధిక సంపత్తిని గూర్చి నిరంతరం ఆలోచించవలసివుంది.

చెరకుపైరు

చెరకువంట రైతుచేతికి వచ్చేరోజులివి

కొత్తపైరు పెట్టడానికి పారంభక్రమం కూడా ఇప్పుడే జరుగుతుంది. తోటను కొట్టేటప్పుడు చెరకునులోతుగా నరికితే చక్కెర ఎక్కువగా వుండే అడుగుభాగం కమపులు ఫలసాయంలో కలుస్తాయి. తోటకొట్టిన వెంటనే 24 గంటలలోగా ఫ్యాక్టరీకి తోలాలి, లేకపోతే దానిలో చక్కెరతీపి తగ్గుతాయి.

కార్తీతోటలకు మొక్క తోటలకు వేసే ఎరువుకంటే 50 పౌనుల నత్రజని ఎక్కువ లభింప జేయాల్సి వుంటుంది

చెరకు నాట్లకు ముందు పారంభక్రమం జరిగే కాలమిది నేలను బాగా పదును వచ్చేవరకుదున్ని నీరు పరిగా పారడానికి మురుగు పోవడానికి అనుకూలంగా వుండేట్టుగా పొలమంతటిని సమమట్టం చేయాలి. తోటలో పచ్చిఆకు ఎరువు పైరు పెంచినట్లయితే ఎకరాకు 20 బండ్ల బాగా చీకిన పశువుల ఎరువు లేక కంపోస్టు చివరిసారిగా దున్నేముందు పొలమంతా సమంగా చిమ్మాలి.

ధాన్యం నిల్వ చేయడం

పంటలు చేతికివచ్చిన తర్వాత వాటిని వదిలంగా నిల్వచేయడం ముఖ్యం. బాగా ఎండని ధాన్యాన్ని నిలవచేయడం వల్లా కీటకములు ఎలుకల వల్లా మన దేశంలో ప్రతియేటా ఎంతో నష్టం కలుగుతూవుంది. ధాన్యం కొట్లలో కిందా దిమ్మలు పరచివాటిపై సంచులు పెడితే చేల చెమ్మను సంచులు పీల్చుకోవు, గాలి ఆడడానికి వీలుంటుంది. ఒకదానిపై ఒకటి 15 సంచులకంటె ఎక్కువ వేయకూడదు. నిలవవున్నప్పుడు పురుగు పట్టకుండా రెండు వేలల కొకమారైనా బి, హెచ్. సి లేదా డి డి టి. పొడికొట్టాలి. ఎలుకల బెడద ఎక్కువగా వుంటే తీసుబంధారములపై టింక్ ఫాస్ఫైట్ వేసి ఎర పెట్టవచ్చు. అయితే జింక్ ఫాస్ఫైట్ విషం కాబట్టి జాగ్రత్తగా వాడాలి

పచ్చిఆకు పెరుల పెంపకం

పొలాలు మనకు ఈ యేటి పంట నిచ్చాయికదా, వాటికేమనమిచ్చేదేమిటి? ఏమీ ఇవ్వకపోతే మళ్ళీ పండవద్దా. వేళ్ళతో వెంపలివేసేరా, కాయలతో కానుగ వేసేరా నేను పండటానికి. అందుచేతు. కనుకనే మన ఆంధ్రప్రాంతంలో వరి పొలాలలో పిల్లి పెసర మొదలైనవి మన రైతులు పండిస్తున్నారు. ఇంకా జనుము, జీలుగ, నీలి ధ్యాంచానంటి పచ్చిరొట్ట పైర్లు న్నాయి. పొలంలో తేమవుండగానే ఈ పైర్లు వేస్తే అవి బాగా పెరిగి రొట్ట లభిస్తుంది కొందరు పొలంలో తేమ లేదనీ, పశువులు నడి మేస్తాయని పచ్చిరొట్ట పైర్లు వేయరు. కాని వేయాలి. పచ్చి రొట్ట వల్ల వేలకు వేలు ఆదాయం లభిస్తుంది. ఆ మీదట రసాయనిక ఎరువులు వేస్తే చాలా మంచి ఫలితం కన్పిస్తుంది.

పశుత్రిసాగు

హింగారీ పశ్చిత్తి పూతతో, కాయలతో వుంటుంది. పూతకు కాయలకు విశేషంగా దొలుపు పురుగు పట్టకుండ్రిన్ లేదా సెవిన మందు పిచికారి చేయించాలి. ఇప్పుడే కత్తి మొక్కలను పొలంలో మంచి ఎరిదీసి వేస్తే పంట స్వచ్ఛంగా వుంటేనే మంచిధర పలుకుతుంది మాగాణి భూములలో వేసిన ప్రత్తిపంటకు ఒత్తుగావున్న మొక్కలను వెలికి వేసి కలుపు తీసేటప్పుడే మొదటి పారిగా ఎకరానికి 112 పౌనుల సల్ఫేటు ఎరువు వేయవచ్చు తర్వాత పూతతో వున్నప్పుడు రెండవ తూరి ఎరువు వేసి నీరు పెట్టాలి.

కొబ్బరి తోటలు

ఈ నెలనుంచి కొబ్బరి తోటలలో మంద కట్టించవచ్చు. నీటి వనరు బాగా వున్నచోట్ల ఎరువు వేత మూటికి 30 పంటలు అధికంగా పుండవచ్చు. కొబ్బరి తోటలో అరటి మున్నగు పైర్లు వేసే వాటికి కానలసిన ఎరువులు అదనంగా వేయాలి. తోటకు తడిపెట్టి పదునుకు రాగానే దున్నాలి నేల బాగా వీటలు తీసిన తరువాత అవసరమైతే రెల్లు విరవాలి.

కొబ్బరిచెట్లకు మొవ్వు కుళ్ళుతెగులు అరు మచ్చ తెగులుపట్టడంవల్ల చెట్లు చనిపోవడమో లేదా కాపు తగ్గడమో జరుగుతుంది ఈ తెగుళ్ళ నివారణకై కొబ్బరి చెట్లమీద బోరో మిశ్రమాన్ని పిచికారీ చెయ్యాలి.

ఆకుతోటలు

తమలపాకు తోట నాటిన మూడు మాసాలకు తీగలువేసి చెట్లకు అల్లుకుంటాయి వాటినప్పుడు అడుగున్నర దూరంలో నాటి వుండడ వేత తోట బల్లగా వుండవచ్చు కనుక ఈ జనవరి మాసంలో పైతీగలను ఊడదీసి గజం పొడుగున భూమిలోకి పాతేసే కణుపుల దగ్గర వేళ్ళుపుట్టి కొత్తతీగలు తయారవుతాయి. ఆకుతోటలలో మూడేసి నెలల కొకసారి కలుపు తీయాలి. త్రవ్వకంకంటే అంతర కృషి చేస్తూ వుండాలి.

సాగు

ఇది అరటి విత్తు నాటే తరుణం [illegible] ఎరువు చెరువు బాడు [illegible] మంచి పిలకల నెంచి తీసినాటే ముందు వాటిని బోరో మిశ్రమంలోనూ తర్వాత కాపు బూడిదలోనూ ముంచి గోతికొక్కటి చొప్పున నాటాలి. ఆలస్యంగా నాట్లు వేయకూడదు

పాత అరటితోటలో కలుపు మొక్కలు త్రవ్వి తీసివేయాలి. మొక్కమొదలు చుటూ 3 అంగుళాల లోతుగల కన్నం త్రవ్వి మొక్క ఒకటికి 4 పౌన్సుల అమోనియా సల్ఫేటు 2 పౌన్సుల సూపర్ ఫాస్ఫేటు అందులో వేసి మట్టికప్పివేయాలి. నాలుగైదు రోజుల కొక పర్యాయం నీరు పెడుతూ వుండాలి.

మామిడి తోటలు

ఈ నెలలో ముందుగా పూతకు వచ్చే అల్పాజొ, సిటర్, బంగెనపల్లి రకాలు పూతముద వుంటాయి, తోతాపురి, మల్గోబారకాలుకూడా పూయడం మొదలెడతాయి. పూతకు తేనెబంక తెగులు హోపర్ పురుగు, తెల్లబూజు తెగులు పట్టితే మూడు పౌనులు నీటిలోకలిసే గంధకపుపొడి ఒక పౌను డి. డి. టి. పొడిని నూరు గ్యాలనుల నీటిలోకలిపి తయారుచేసిన మందు దర్శనూరున్ని చెట్లపై కొట్టాలి.

పొగతోటలు

వర్జీనియా పొగపైరుకు మొదటి విరుపుకు రెండురోజులు ముందుగా చేతితో మొక్క తలనుతుంచితే ఆకు వాణ్యం చెడకుండా ఏపుగా పెరిగి నూటికి పదిపాళ్ళు ఎక్కువ దిగుబడి లభిస్తుంది. ఆకులు కారుపచ్చగావున్న మొక్కలను అలాతుంచకూడదు. తుంచితే ఆకులు కారెక్కి పరిగా క్యూరు కావు తలతుంచడంవల్ల పుట్టిన మొక్కలను పశాలంలో తీసివేయాలి.

సీతాఫలపు తెగులున్న మొక్కలను తాకడంగాని తలత్రుంచడంగాని చేయకూడదు.

బాగా సమంగా పండిన ఆకులను మాత్రమే విరవాలి. ఎక్కువ పండినవి గాని. ఎక్కువ పచ్చినిగానివుంటే వాటిని క్యూరింగ్ చేసినప్పుడు నాసిరకం ఆకు దిగుతుంది. పట్టుకొవడంలో ఆకులు దెబ్బతినకుండా చూస్తే నాణ్యత వుంటుంది అసలు పొగతోటను కంటాక్టు పద్ధతిపై కోతకు ఇవ్వడం మానాలి. లేకపోతే ఇష్టం వచ్చినట్లుగా పండినవి, పచ్చివికలివి విరవడం జరుగుతుంది. ఆకు వాణ్యం బాగా వుంటేనే మంచిధర పలుకుతుందన్న సంగతి రైతులు గుర్తుంచుకోవాలి.

ముందుగా నాటిన అంక పొగాకు ఈ నెలాఖరుకు తలత్రుంచుడకు సిద్ధంగా వుంటుంది. మొక్క ఏపును బట్టి 10 మొదలు 14 ఆకులు వదిలి తల త్రుంచాలి. అవసరమైనవుడు పిలకలను త్రుంచి వేస్తూ వుండాలి.

తెలంగాణా ఎయిడెడ్ పాఠశాల అధిపతుల మహాసభ

ఈ నెల 16,17 తేదీలలో నగరంలో ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 9

తెలంగాణా ప్రాంతంలోని ఎయిడెడ్ పాఠశాలల అధిపతుల మహాసభ సవరించిన కార్యక్రమం ప్రకారం 1963 జనవరి 16, 17వ. తేదీలలో హైద్రాబాదు రామ్‌కోటి లోని సరోజినీదేవి హాలులో జరుగుతుంది. పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. ఎస్. మేల్కోటే మహాసభకు అధ్యక్షత వహిస్తారు. జనవరి 16వ. తేదీ ఉ. 11 గంటలకు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీ పి. జి. రాజు సభను ప్రారంభిస్తారు.

విద్యాశాఖా కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్త. ప్రభృతులు ప్రసంగిస్తారు.

ఈ మహాసభకు హాజరయ్యే ప్రతినిధులు, హైద్రాబాదు సుల్తాన్ బజారులోని శ్రీ గుజరాతి విద్యామందిర్ ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎస్. రైనాను సంప్రదించవలసిందిగా కోరబడుతున్నారు.

సిమెంటు పరిశ్రమ

ప్రజోపయోగకర సర్వీసుగా కాలపరిమితి పొడిగింపు

హైద్రాబాద్, జనవరి 9

పారిశ్రామిక వివాదాల చట్టాన్ని అనుసరించడానికి వీలుగా రాష్ట్రంలో సిమెంటు పరిశ్రమను 1963 జనవరి 21వ తేదీ నుంచి మరో ఆరు నెలలపాటు ప్రజోపయోగకర సర్వీసుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

తుపాకీ కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, జనవరి 9

హైదరాబాదు జిల్లా మేడ్చెల్ తాలూకాలోని పామిర్‌పేట రేంజిలోని భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు, 1963జనవరి 10,11,23,24వ తేదీలలో ఉదయం 8-30 గంటలు-సాయంత్రం 4-30 గంటల మధ్య తుపాకీ కాల్పుల అభ్యాసం జరుపుతుంది ఈ సందర్భంగా ఏ గ్రామాన్ని ఖాళీ చేయనవసరం లేదు. కాల్పుల అభ్యాసం జరుగు సమయంలో మనుషులు కానీ, పశువులు కాని ప్రమాద ప్రాంతంలో ఉండకూడదు లేదా ప్రవేశించకూడదు రేంజిలో సైనికాధికారులు ఉపయోగించిన వస్తువులను వేటినీ ఎవ్వరూ ముట్టకూడదు. పేల్చని తూటాలు కనిపిస్తే ఎవ్వరూ వాటిని తాకకూడదు అంతేగాక వాటి వద్దకు కూడా వెళ్ళకూడదు. ఇలాంటి తూటాలు కన్పించినట్లయితే తక్షణమే ఆ సంగతి గ్రామాధికార్లకు తెలియజేయాలి. అప్పుడు వారా విషయాన్ని అయా పోలీసు స్టేషన్లకు తెలుపుతారు.

కాల్పుల అభ్యాసం మూలంగా ఎవరైనా వ్యక్తులకు కాని, ఆస్తులకు కానీ ఏమైనా నష్టం సంభవిస్తే, నష్ట పరిహారం కొరకు నష్టం జరిగిన వారం రోజుల లోపుగా సైనికాధికార్ల వెంట ఉండటానికి పంపబడే రెవెన్యూ అధికారికి దరఖాస్తులు దాఖలు చేయాలి. తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు

పరిహద్దు రేఖపై దిగువ గ్రామాలున్నాయి:-

తొమ్మిన పేట, పొన్నాల్ గండి నరసంపల్లి. అంకిరెడ్డిపల్లి, ఉప్పరపల్లి పామిర్ పేట, బాలాగూడ. అల్లదనపల్లి. కేశవాపూర్, ఉడ్డెమర్రి, కేసరతిమ్మాయ్‌పల్లి. ధర్మారం, అంతాయ్‌పల్లి.

ప్రమాద ప్రాంతంలోనికి వచ్చే పరిహద్దు రేఖపై గల గ్రామాల మోటబావులవద్ద పనులు ఆపివేయబడతాయి

సాలార్‌జంగ్ మ్యూజియం గ్రంథాలయం

హైదరాబాదు, జనవరి 9

హైదరాబాదు లోని సాలార్ జంగ్ మ్యూజియం గ్రంథాలయానికి గత డిశంబరు నెలలో 271 మంది పాఠకులు వచ్చారు, వారు ఇంగ్లీషు ఉరుదు పర్షియన్ భాషలలో మొత్తం 838 పుస్తకాలు చదివారు. శుక్రవారాలు భారత ప్రభుత్వం ప్రకటించిన నెలవు దినాలు తప్ప మిగతా అన్ని రోజుల లోనూ ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 5.30 గంటలవరకు ప్రజల ఉపయోగార్థం యీ గ్రంథాలయం తెరిచి ఉంచబడుతుంది.

సోవియెట్ యూనియన్‌కు 5 లక్షల జతల పాదరక్షలు

ప్రభుత్వ వ్యాపార సంస్థచే 1963లో ఎగుమతి

న్యూఢిల్లీ, జనవరి 9

ప్రభుత్వ వ్యాపార సంస్థ 1963లో దాదాపు రు 1.15 కోట్ల విలువైన పాదరక్షలను సోవియెట్ యూనియన్‌కు ఎగుమతి చేస్తుంది. ఈ సంస్థకు చెందిన ఒక ఉద్యోగి యీ మధ్య మాస్కోకు వెళ్ళి యీ ఒప్పందం కుదుర్చుకు వచ్చారు. 1956-57లో రు 21 లక్షల విలువచేసే 1.05 లక్షల జతల పాదరక్షలు, 1962లో 3.10 లక్షల జతల పాదరక్షలూ సోవియెట్ యూనియనికు భారత దేశంనుంచి ఎగుమతి అయ్యాయి.

భారత దేశంనుంచి పాదరక్షలు ఖరీదు చేసేందుకు తూర్పుజర్మనీ కూడా సుముఖతను వ్యక్తపరిచింది.

దాదాపు రు 17.5 లక్షల విలువైన చేతయారీవస్తువులను సోవియట్ యూనియన్‌కు ఎగుమతి చేసేందుకు మరో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంక్రింద ఎగుమతి అయ్యే సరుకులలో స్త్రీలు వాడే అంద చందాల పాదరక్షలు కూడా వున్నాయి. వీటిని సోవియట్ యూనియన్ ఖరీదు చేయడం యిదే ప్రథమం.

60 లక్షల మీటర్ల నూలు వస్త్రాలను సోవియట్ యూనియన్‌కూ, 24లక్షల మీటర్లు వస్త్రాలను తూర్పు జర్మనీకి ఎగుమతి చేసే విషయం సంప్రదింపుల పూర్తి అయ్యాయి. మరో 20 లక్షల మీటర్లమేలు వస్త్రాలను కూడా సోవియట్ యూనియనుకు ఎగుమతి చేసేందుకు సంప్రదింపులు సాగుతున్నాయి.

రాష్ట్ర పౌరరక్షణ కమిటీలో ఆర్. డి. కటారీకి సభ్యత్వం

హైదరాబాదు, జనవరి 9

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా కార్పొరేషన్ చైర్మన్, వైస్ అధ్యక్షులు ఆర్. డి. కటారిని రాష్ట్ర కమిటీలో సభ్యునిగా ఆంధ్రప్రదేశ్ వామ్రి పౌరరక్షణ కమిటీ అధ్యక్షుడు రాష్ట్రపతి నేటు చేశారు.

జాతీయ రక్షణనిధి నిమిత్తం బోధన్ రైతుల తరఫున చెరకు ఉత్పత్తి దారులలోకెల్లా వయోవృద్ధుడైన శ్రీ శాయన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి 4 లక్షల రూపాయల చెక్కును సమర్పించినప్పటి దృశ్యం

"రసీదు పుచ్చుకోకుండా శిస్తు చెల్లించకండి"

రైతులకు మంత్రి రామచంద్రారెడ్డి సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9

రైతులు తాము చెల్లించే భూమి శిస్తుకు గ్రామాధికారి నుండి అచ్చురసీదు అడిగి పుచ్చుకోకుండా సొమ్ము చెల్లించ వద్దని రైతులకు శ్రీ రామచంద్రారెడ్డి సలహా యిచ్చారు.

గ్రామాధికార్లకు పంపిణీ చేసే నిమిత్తం తగినన్ని రసీదు పుస్తకాలను కలెక్టర్లకు సరఫరాచేసినట్టు శ్రీ రామచంద్రారెడ్డి తెలియ చేశారు వ్యవసాయదారుల నుండి వసూలు చేసిన సొమ్మును దుర్వినియోగ పరచడం. ఎక్కువసొమ్ము వసూలు చేయడం మొదలైన అక్రమాలను నివారించే ఉద్దేశ్యంతో యీ ఏర్పాటు చేయడం జరిగింది.

భూమిశిస్తును ఎక్కువగా వసూలు చేసిన పక్షంలో, అట్టి ఎక్కువ సొమ్మును వాపసుపొందడానికి ఈ రసీదు ఉపకరిస్తుందని మంత్రి పేర్కొన్నారు

భూముల అక్రమ బదిలాయింపు

రిజిస్టర్ చేయకుండా భూమిపై హక్కును యితరులకు మార్పు చేయడం బదలాయించడం జరపరాదని వ్యవసాయ దారులను ఆయన హెచ్చరించారు.

అట్టి అక్రమ బదలాయింపులు చెల్లనేరవని మంత్రి స్పష్టంగా ప్రకటించారు.

కౌల్దారీ ఏకీకరణ బిల్లుపై రాష్ట్ర అసెంబ్లీ జూలై-ఆగస్టు సమావేశంలో పరిశీలన జరపగలదని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పడంచారు.

జాయింట్ సెలెక్ట్ కమిటీ నివేదిక బడ్జెట్ సమావేశానంతరం పూర్తి కాగలదని ఆయన పేర్కొన్నారు.

శిస్తు చెల్లింపు తుదిగడువు

శిస్తు చెల్లించడానికై తెలంగాణా ప్రాంతంలో నిర్ణయించిన తుదిగడువును జనవరి 22 వ తేదీనుండి ఫిబ్రవరి 10 వ తేదీ వరకు పొడిగించినట్లు మంత్రి చెప్పారు.

వెన్నుపట్టే సమయంలో అధికవర్షాల కారణంగా రాష్ట్రంలో యీ పడాది వరిపంట మామూలుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ ఆల్బర్ట్ హెచ్. వెస్ట్ భారత సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 9

దక్షిణ ఆఫ్రికాలో మహాత్మాగాంధీ ఆత్మీయులు ఫోయినిక్స్‌లోని మహాత్మాగాంధీ ఆశ్రమంలో మొట్టమొదటి స్థిరనివాసం యేర్పాటు చేసుకున్న వారు ఆయన శ్రీ ఆల్బర్ట్ హెచ్. వెస్ట్ భారత ప్రభుత్వ ఆహ్వానంమీద భారతదేశాన్ని సందర్శిస్తారు. ఈయన ఈ దేశంలో జనవరి 18 నుండి ఫిబ్రవరి 27 వరకు మొత్తం ఆరు వారాలపాటు పర్యటిస్తారు. దక్షిణ ఆఫ్రికాన్ "ఇండియన్ ఒపినియన్" పత్రికలోనూ యింగ్లీషు విభాగాన్ని నిర్వహించారు. ఆ తర్వాత లండన్‌లో మహాత్మాగాంధీ ప్రతినిధిగా పనిచేశారు.

బాపూతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు మొదలైనవి శ్రీ వెస్ట్ వద్ద చాలా వున్నాయి. భారత దేశానికి వీటినన్నిటినీ బహూకరించాలని ఈయన ఉద్దేశిస్తున్నారు. భారత దేశంలో ఈయన బాపూజీ జీవితం, కార్యకలాపాలలో సంబంధమున్నవారిని కలుసుకుంటారు. శాంతినికేతనం నుండి ఈయన తన పర్యటన ప్రారంభిస్తారు. 1963 జనవరి 15న అక్కడ ఆచార్య వినోభావేసు కలుసుకుంటారు. దక్షిణ ఆఫ్రికాలో సత్యాగ్రహ ఉద్యమ ఆరంభం, అభివృద్ధిని స్వయంగాచూచిన శ్రీ వెస్ట్ 80 సంవత్సరాలకు మించి వయసున్నప్పటికి, బాపూజీ ఆదర్శాల ప్రచారానికి నిర్విరామంగా కృషి చేస్తున్నారు.

శ్రీ గిడుగు సీతాపతికి అస్వస్థత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 9

డాక్టరు గిడుగు సీతాపతి రాజమండ్రిలో జరిగిన అఖిలభారత తెలుగురచయితల ద్వితీయ సమావేశంలో పాల్గొని నేటి మధ్యాహ్నం హైదరాబాదుకు అస్వస్థతతో తిరిగి వచ్చారు. అనారోగ్యంతో బాధపడు తున్నప్పటికీ, సమావేశంలో పాల్గొనేందుకు వారు ఇక్కడినుండి రాజమండ్రికి వెళ్ళారు.

ప్రయాణ బడలికవల్ల, సమావేశంలో పాల్గొన్న మూలాన వారికి అస్వస్థత చేకూరింది. పదిహేనురోజులపాటు మంచంనుండికదలరాదని, సమాత్రం ఆందోళన చెందవలసిన అవసరంలేదనీ, కేవలం వృద్ధాప్యం వల్లనే అలసట చెందారనీ, ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టరు మా ప్రతినిధితో చెప్పారు.

వారి ఆరోగ్యం ఆందోళన పడవలసిన అస్వస్థతగా ఏమీలేదని, ఆయనకు పూర్తి విశ్రాంతి ఇవ్వాలనీ, ఎవ్వరూ ఆయన్ని కలుసుకోరాదని ఆయనకుమారుడు శ్రీ రామమూర్తి సీతాపతిగారి స్నేహితులకు, అభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వచ్చే ఫిబ్రవరికి సీతాపతికి 78 సంవత్సరాలు నిండుతాయి.

హిందీ పారిభాషిక పదాల వాడకం

న్యూఢిల్లీ, జనవరి 9

కేంద్ర విద్యా, న్యాయ మంత్రిత్వశాఖలు రూపొందించిన హిందీ పారిభాషిక పదాలను అన్ని ప్రభుత్వశాఖలలోని సిబ్బంది అవగాహన చేసుకోవాలని కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ కోరింది.

రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వునను సరించి హిందీ పారిభాషిక పదజాలాన్ని రూపొందించడం, ప్రమాణీకరించడం తాలూకు బాధ్యత ఆ రెండు మంత్రిత్వశాఖలకు అప్పగించారు. ఆ శాఖలు అనేక విషయాలను గురించిన హిందీ పారిభాషిక పదావళులను రూపొందించాయి.

ఆ శాఖలు రూపొందించిన హిందీ పారిభాషిక పదాలలో హెచ్చుభాగం శాస్త్రాత్మకమే అయినా, ప్రభుత్వ శాఖలు ఆ పదాలను అలవరచుకొని సాధ్యమైనంత వరకూ చాదుకత చేయాలని కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ వివిధ మంత్రిత్వశాఖలకు పంపిన లేఖలో కోరింది.

పి. యస్. పి. కార్యవర్గ సమావేశాలు

ఈ నెల 27 నుండి న్యూఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 9

ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం ఈ నెల 27వ తేదీనుండిమూడు రోజులపాటు న్యూఢిల్లీలో జరుగుతుంది,

హైదరాబాద్, జనవరి 9

విశాఖపట్నంలోని పారాంతీయ యాత్రిక సమాచార కేంద్రాన్ని చిన్నరోద్దులోని మారిస్ వసోటలు నుంచి ఇప్పుడు విశాఖపట్నం పనగరం మార్కెటు వీధిలోకి మార్చడం జరిగింది. మెయిన్ రోడు త్తిగల మరోభవనంలోనికి మార్చారు.

దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి జాతీయ రక్షణనిధి

హైదరాబాదు, జనవరి 9

"దక్కన్ క్రానికల్," "ఆంధ్రభూమి" జాతీయ రక్షణ నిధికి రక్షణనిధికి అందిన మరికొన్ని విరాళాలను దిగువ ప్రకటిస్తున్నాము:

లోగడ ప్రకటించిన మొత్తం	1,92, 996-83
జనవరి 8,9, తేదీలలో అందిన విరాళాలు	8.192-17
చెరసి మొత్తం:	1,96 188-55

జనవరి 8,9, తేదీలలో అందిన విరాళాలు

1. భారత నర్సుల సంఘం రాష్ట్రశాఖ జాతీయ అత్యవసర పరిస్థితి కమిటీ వసూలుచేసిన మొత్తం	1,081-63
2. ఆంధ్రప్రదేశ్ కెన్నెల్ క్లబ్ ప్రెసిడెంట్, హైదరాబాద్ (శునకప్రదర్శనం ప్రవేశరుసుంప్వారా సేకరించిన సొమ్ము)	700-00
3. ఆరోగ్య వభకం సంస్థ చీఫ్ ఆర్గనైజర్. హైద్రాబాద్.	501-00
4. హైదరాబాద్ మహిళా కౌన్సిల్.	270-52
5. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు, హైదరాబాదు.	249-84
6. సికింద్రాబాద్ వెస్లీ బాలికోన్నత పాఠశాల సిబ్బంది.	142-50
7. అల్వాల్ గాంధిమెమోరియల్ మల్టిపర్పస్ హైస్కూల్ సిబ్బంది.	50-00
8. రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం ప్రభుత్వ పరీక్షల కమిషనర్ కార్యాలయాల సిబ్బందికి చెందిన సహకార పరపతి సంఘం.	50-00
9. హిమాయత్ నగర్ గౌడ్ హాస్టలు కాపాదారులు.	28-52
10. ఆదిలాబాద్ జిల్లా బోర్డు జిల్లాపరిషత్తు హైస్కూలు విద్యార్థులు.	27-66
11. మహమ్మద్ ఫజల్ ఖాన్ అండ్ కో, జెమ్స్‌స్ట్రీట్, సికింద్రాబాద్,	25-00
12. మెస్సర్స్ కృష్ణా కోఆపరేటివ్ స్టోర్స్ సుల్తాన్ బజార్,, హైదరాబాదు.	25-00
13. వి. రామయ్యనాయుడు డెప్యూటీ చీఫ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్) హైద్రాబాదు.	20-00
14. కాందూరు బ్రాంచి వైద్రీ లైబ్రేరియన్	7-00
15. సికింద్రాబాదు, మాజీ మేయర్ శ్రీ ఆర్. కె. రామచేన మొదలియార్	5-50
16. శ్రీ సి.ఆర్. కృష్ణస్వామి పిట్లాం జిల్లా పరిషత్తు హైస్కూలు ఉపాధ్యాయుడు.	5-00
(బస్వాడా తాలూకా)	
17. శ్రీ జి. లక్ష్మీపతి, దక్కన్ క్రానికల్ ఆఫీసు రికార్డు క్లార్క్.	3-00
మొత్తం:	8,192-17

బంగారు నగల రూపంలో అందిన విరాళాలు:-

కుమారి ఎలీల్ ఫారే, భారత నర్సుల సంఘం రాష్ట్రశాఖ పెసిడెంట్; సుమారు 15 గ్రాముల బరువు కలిగిన ఒక బంగారు గాజు. డబ్ల్యు. దౌర, నర్సింగ్ ట్యూటర్, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి హైదరాబాద్ సుమారు నాలుగు గ్రాముల బరువు కలిగిన ఒక బంగారు ఉంగరం.

వీధులలో గాలిపటాల ఎగురవేతపై నిషేధం

హైద్రాబాద్, జనవరి 9

హైద్రాబాదు నగర పోలీసుచట్టం 36వ సెక్షను క్రింద వీధులు, బహిరంగ స్థలాలలో గాలిపటాల ఎగురవేతపై నిషేధం విధించినట్టు అధికార ప్రకటన తెలియ చేస్తున్నది. ఈనిబంధనను ఉల్లంఘించినవారు శిక్షార్హులవుతారు.

తెగిపడే గాలిపటాలను అందుకోవాలనే కుతూహలంతో పిల్లలు వీధులలో పరుగెత్తకుండా వారించి ప్రమాదాలను నివారించడం ట్రాఫిక్ పోలీసులతో సహకరించ వలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేయబడుతున్నది.

శ్రీ వి. యస్. రాజన్ నగరానికి రాక

కార్మికుల ప్రభుత్వ భీమా కార్పొరేషన్ డైరెక్టర్ జనరల్

హైదరాబాదు, జనవరి 9

కార్మికుల ప్రభుత్వ భీమా ఇ.ఎస్.ఐ కార్పొరేషను డైరెక్టరు జనరల్ శ్రీ వి ఎస్. రాజన్ జనవరి 10వ తేదీ ఉదయం హైద్రాబాదుకు వచ్చి 11వ తేదీ సాయంత్రం వరకు ఇచ్చట ఉంటారు.

ఆయన నగరంలోవున్న రెండు రోజులలో రాష్ట్ర ప్రభుత్వారోగ్యశాఖ మరియు కలుసుకొని కార్మికుల ప్రభుత్వ భీమా వభకం విషయమై మాట్లాడుతారు. శ్రీ రాజన్ పనన్‌నగర్ పారిశ్రామిక వాడను ఎర్రగడ్డవద్ద నిర్మించబడుతున్న కార్మికుల ప్రభుత్వ భీమా వభకం అమలవుతున్న స్థలాన్ని కూడా సందర్శిస్తారు.

ఆరంభంతోనే ఆనందాన్నిచ్చే పుస్తకం

అదే, కెనరా బ్యాంక్ సేవింగ్స్ ఎకౌంటు పాస్-బుక్

ఇక్కడే మీ సొమ్ము అధికమై సంవత్సరానికి

3 శాతం

వడ్డీ సంపాదించి పెడుతుంది

భద్రతకు, సులభతకు, మరా దకు పేరుగాంచిన

కెనరా బ్యాంక్ లిమిటెడ్

లో ఒక సేవింగ్స్ ఎకౌంట్‌ను తెరవండి

వ్యవస్థాపన : 1906

రిజిష్టర్డ్ కార్యాలయం మంగుళూరు — అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం బెంగుళూరు

సమగ్రసేవ — పరిపూర్ణ భద్రత

వాలాంగ్ రంగంలో భారత యోధుల వీరగాథలు

న్యూఢిల్లీ, జనవరి 9

"ఈశాన్యసరిహద్దుప్రదేశపు ప్రాంతంలో జరుపబడిన యుద్ధ చర్యల చరిత్ర, వాలాంగ్‌లో జరిగిన భయంకర యుద్ధాన్ని గురించి చెప్పింది సంపూర్ణం కాదు. ఈ యుద్ధం ఆఖరుకు అలస్యంగా జరిగిందని వదిలేస్తే ఆ చరిత్ర అసంపూర్ణమౌతుంది. ఈ యుద్ధంలోనే దిగ్విజయ్, నఫార్ కోటియాలోని విలువైన మూలగనులను శత్రువు పాస్ గతం గాకుండా రక్షించటం జరిగింది." అని శ్రీ ఇ. కె. రామస్వామి హిందూ పత్రికకు పంపిన వార్తా సమాచారంలో తెలిపాడు

ఈ భయంకర యుద్ధంలో జవాన్లు ఆఫీసర్లు సామాన్య సైనికుల కొరకు పోరాడారు అని ఆయన వ్రాశాడు

ఆ వాలాంగ్ యుద్ధ వీరులకు మనం చేయగలిగింది వారుచేసిన పనిని వారు నిర్వహించ దలచుకున్న కార్యకలాపాలను గురించి. వారి దేశస్థులకు చెప్పటం మాత్రమే

వాలాంగ్ యుద్ధాన్నిగురించి ప్రత్యేకంగా చెప్పాల్సుందంటానికి మరో కారణం గూడావుంది ఈ యుద్ధంలోనే మనం చైనా వారి ఆయుధాలను, పరికరాలను పట్టుకున్నాము ఈ యుద్ధంలోనే మన సేనా నాయకులు చైనా వారి పద్ధతులు, యుద్ధవ్యూహాన్ని గురించి పూర్తిగా తెలుసుకోగలిగారు ఇది భవిష్యత్తుకు శుభసూచకం

ధావుసైనా లెక్కచేయకుండా స్వాతంత్ర్య పరిరక్షణకు పోరాటం

మన జవాన్ల ధైర్య సాహసాలు, శౌర్యపరాక్రమాలు. త్యాగాలుగాథగా ఈ వాలాంగ్ యుద్ధం చిరకాలం గుర్తుంచుకోబడుతుందిఅని "స్టేట్సుమన్" పత్రిక ప్రత్యేకవిలేఖరి వాలాంగ్ నుండి పంపిన వార్తాసమాచారంలో తెలిపాడు ఈ యుద్ధంలో భారతీయ ఆఫీసర్లు జవాన్లు గొప్పకీర్తిని గడించారు.

మూడు ప్రాంతాల కూడలిపద్ద జరిగిన భీకర యుద్ధంలో పాల్గొన్న వారిలో సుబేదార్ గోవింద సింగ్ ఒకడు.

నవంబరు 14 ఉదయం ఈ సుబేదారు శత్రు స్థావరాల వైపుకు పురోగమించారు. లైట్ మెషిను తుపాకి తగిలించుకొని యితడు శత్రువుల బంకర్ల వైపుకు మెల్లగా దేక్కుంటూ వెళ్లాడు తనలక్ష్యానికియింక 40గజాలదూరంలో వుండగా చైనా సైనికుడు. చెట్టుమీద కూర్చొని అతనిపై తుపాకి ప్రేల్చాడు అయితే అతనికి అపకారం జరగటానికి ముందే ఈ సుబేదారుకు చెందిన ప్లాటూన్ సభ్యులు కొందరు ఆ చైనా సైనికుని చంపేశారు.

ఈ సుబేదార్ శత్రువుల బంకర్లకు యింక 20 గజాల దూరంలోవుండగా చైనావారు యితనిపై అగ్నివర్షం కురిపించారు ఇతడు గాయపడినాడు నేల మీద పడుకొని యితడు శత్రుబంకర్ల మీదకు తన లైట్ మెషిను గన్‌ను ప్రక్కనే చచ్చిపడుడటం అ తర్వాత యితని ప్లాటూను సభ్యులు చూచారు.

వంతెనగాపనిచేయటానికిగానుమంచుగడ్డ అంతచల్లగా వున్న ఆ నదీజలాల మధ్యలో అతడు నిలబడ్డాడు.

ఆ యుద్ధచర్యలు ఎటాంటివంటే, పదిమంది యుద్ధంలోకి వెళ్లితే నలుగురు మాత్రమే తిరిగి వచ్చేవారు. కొన్ని సందర్భాలలో 500 మంది యుద్ధరంగానికి వెళ్లితే పదిమందిమాత్రమే తిరిగి వచ్చారు. ఈ సందర్భాలన్నింటిలోను మన సైనికులు అక్కడ విధినిర్వహణ కొనసాగిస్తున్న భారత సేనా రెజిమెంట్ల సంప్రదాయాలకు అనుగుణంగా ప్రవర్తించారు. జవాన్లు ఆఖరు తూటా పేల్చబడే టంతవరకు పోరాడుతూనే ఉన్నారు ఆఖరులోనే ఆఫీసర్లు యుద్ధ ప్రాంతాన్ని విడిచి భరతదేశ ప్రాంతాలకు చేరుకునేవారు

ఈ వాలాంగ్ యుద్ధంలో జవాన్లు, ఆఫీసర్లు అద్భుత ధైర్య సాహసాలను, శౌర్య పరాక్రమాలను ప్రదర్శించారు ఈ యుద్ధంలో గమనించవలసిన మరొక ముఖ్యవిషయమేమంటే ఆఫీసర్లు యితర సైనికులు-వీరుపయనులోను హాలోదాలోను చిన్నవారు. పరిస్థితులను అదృశ్యంగా అలవరచుకోగలిగారు. ఇది భవిష్యత్తుకు శుభసూచకం

జాతీయ రక్షణ నిధికి గుంటూరు జిల్లా ప్రజల ధనవర్షం



1 ఒక వృద్ధురాలు గత నెల 24వ తేదీన ముఖ్యమంత్రికి తన చేతి బంగారు గాజులను సమర్పించిన దృశ్యం.

2 గత నెల 25వ తేదీన రక్షణ నిధికి నర్సరావు పేట ప్రజల విరాళాలను ముఖ్యమంత్రికి అందజేసినప్పటి దృశ్యం.

3 గత నెల 24వ తేదీన గుంటూరు జిల్లా కలెక్టర్ నిధిని సమర్పిస్తున్న దృశ్యం.

నల్లగొండ మునిసిపల్ సిబ్బంది కాలనీ

ముఖ్యమంత్రి శంకుస్థాపన

నల్లగొండ, జనవరి 9 (ఏ. ఎన్. ఎస్)

నల్లగొండ మునిసిపాలిటీ రు 40,000- వ్యయంతో నిర్మించనున్న నల్లగొండ మునిసిపాలిటీ ఉద్యోగుల కాలనీకి మొన్నటి ఆదివారంనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి శంకుస్థాపన గావించారు

నల్లగొండలో రు 40,000- వ్యయంతో నిర్మించిన పౌరసంఘపు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు

ఉష్ణదేశాలలో రోగాల పరిశీలన

ఒసాకా విశ్వవిద్యాలయ వైద్య బృందం పర్యటన

టోక్యో జనవరి 9 (ఏ పి.)

ఒసాకా విశ్వవిద్యాలయం నుండి ఒక వైద్యశాస్త్ర పరిశోధకబృందం భారతదేశ తోసహా ఆసియాలోని పలు దేశాలలో ఉష్ణదేశాలలోని వ్యాధులను గూర్చి పరిశీలనజరపటానికి ఈ వేసవిలో నాలు నెలలు పర్యటించనున్నారు

ఈ బృందంలో ఇరువురు ప్రొఫెసరులూ ఐదుగురు విద్యార్థులూ ఉంటారు.

ఉఠాంట్ ప్రతిపాదనకు షోంబె అంగీకార సూచన

కోల్వేజీలో విధ్వంసకాండ సాగుతూనే ఉన్నట్టు వార్త

ఎలిజబెత్‌విల్ జనవరి 9 (రాయిటర్)

కటాంగాలో విధ్వంస కార్యక్రమానికి స్వస్తిచెప్పి కాంగో పునరేకీకరణకు ఉఠాంట్ సూచించిన పథకాన్ని షోంబే అంగీకరించే సూచనలు కానవస్తున్నాయి.

కటాంగా అధ్యక్షుడు షోంబే నిన్న రాత్రి ఒక ప్రకటన జారీ చేశారు.

ఆయనసమ ప్రకటనలో ఇలాపేర్కొన్నారు:

"వీలైనంత త్వరలో కటాంగాలో శాంతిని నెలకొల్పడానికే నేనిక్కడికి తిరిగి వచ్చాను నిరుపయోగకరమైన విధ్వంస కార్యక్రమాన్ని కొనసాగించడం మాని అనవసర రక్తపాతాన్ని నిరోధించి ఉఠాంట్ ప్రతిపాదనలనుత్వరగా అమలు పరచడానికి కృషిచేయాలన్న ఉద్దేశం శాంతి ప్రయత్నాలలోనే దేశంలో ఈ పరిస్థితులలో సమితికి వ్యతిరేకంగా నేనెట్టిప్రకటనా చేయదలచుకోలేదు"

జాడోట్ విల్, కోల్వేజీలకు మధ్యనున్న సబ్ ఫరర్ స్టేషన్లు. ట్రాన్సుఫార్మర్ ను కటాంగాదళాలు పేల్చివేసినట్టు కటాంగీస్ ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు

కోల్వేజీకి వెళ్లే రోడ్డులో జాడోట్ విల్ నుండి 60 మైళ్ళదూరంలో పుంగురుమేలోఉన్న కొత్తగనినికూడా వారు పాడుచేశారు అక్కడే కొన్ని ఎలక్ట్రిక్ పవర్ లైన్లనుకూడా ధ్వంసం చేశారు.

ఏ. పి విలేకరి ఇలా వ్రాస్తున్నారు.

కటాంగా అధ్యక్షుడు షోంబే నిన్న మధ్యాహ్నం ఇక్కడికి చేరుకోగానే అసోసియేటెడ్ ప్రెస్ విలేకరితో మాట్లాడుతూ, "నేను ఇక్కడికి నా ప్రజలను చూడటానికి వచ్చాను. విపక్షాలంలో వారంతా కష్టాలను భరించి నాతో పాటు బాధలను పంచుకున్నారు." అన్నారు.

చర్చలు సంప్రదింపుల అవకాశాలపై వ్యాఖ్యానించమని కోరగా నామంత్రులంతా కోల్వేజీలో పరిస్థితులన్నిటిని కూలంకషంగా పరిశీలించి సమస్యలన్నిటిని పరిష్కరించే పన్నాగాలలో నిమగ్నులై ఉన్నారని మాత్రం జవాబు చెప్పారు షోంబే.

సమితికి మాత్రం షోంబేతో సంప్రదింపులు జరుపాలన్న ఉద్దేశం లేదని పౌరుల్య వర్గాల వారంటున్నారు,

ఎ.పి.విలేకరితోమాట్లాడుతున్నప్పుడు షోంబేమానసికమాటుతోఉన్నారు.గత10 రోజులనుండి ఇదే తొడుక్కొంటున్నానని అంటూ లాంగ్ కోటు నాదగ్గర ఇప్పుడు ఏమీ లేకుండా ఉత్త విశారిని చేశారని నా ప్రజల "భిక్షం"మీద మాత్రమే ఆధారపడి ఉన్నానని షోంబే అన్నారు.

సోమాలీలకు కెన్యట్టా హెచ్చరిక

నైరోబి, జనవరి 9 (రాయిటర్)

కరోడ్స్ సరిహద్దులకువాటి ఎవరైనా దురాక్రమణ జరిగితే వాటిని మగ్గుకింద కొడతాము అని కెన్యా ఆఫ్రికన్ వేసనల యూనియన్ అధ్యక్షుడు జోమో కెన్యెట్టా నిన్న ఇక్కడి ఒక బహిరంగ సభలో ప్రకటించాడు. సోమాలియాను బడిపోతామన్న. కెన్యా ఉత్తర సరిహద్దు జిల్లాలోని సోమాలి ప్రజలకు సహాయ సహకారాలిస్తామని కెన్యా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు

కోల్వేజీకి వెళ్లే రోడ్డులో జాడోట్ విల్ నుండి 60 మైళ్ళదూరంలో పుంగురుమేలోఉన్న కొత్తగనినికూడా వారు పాడుచేశారు అక్కడే కొన్ని ఎలక్ట్రిక్ పవర్ లైన్లనుకూడా ధ్వంసం చేశారు.

ఏ. పి విలేకరి ఇలా వ్రాస్తున్నారు.

కటాంగా అధ్యక్షుడు షోంబే నిన్న మధ్యాహ్నం ఇక్కడికి చేరుకోగానే అసోసియేటెడ్ ప్రెస్ విలేకరితో మాట్లాడుతూ, "నేను ఇక్కడికి నా ప్రజలను చూడటానికి వచ్చాను. విపక్షాలంలో వారంతా కష్టాలను భరించి నాతో పాటు బాధలను పంచుకున్నారు." అన్నారు.

చర్చలు సంప్రదింపుల అవకాశాలపై వ్యాఖ్యానించమని కోరగా నామంత్రులంతా కోల్వేజీలో పరిస్థితులన్నిటిని కూలంకషంగా పరిశీలించి సమస్యలన్నిటిని పరిష్కరించే పన్నాగాలలో నిమగ్నులై ఉన్నారని మాత్రం జవాబు చెప్పారు షోంబే.

సమితికి మాత్రం షోంబేతో సంప్రదింపులు జరుపాలన్న ఉద్దేశం లేదని పౌరుల్య వర్గాల వారంటున్నారు,

ఎ.పి.విలేకరితోమాట్లాడుతున్నప్పుడు షోంబేమానసికమాటుతోఉన్నారు.గత10 రోజులనుండి ఇదే తొడుక్కొంటున్నానని అంటూ లాంగ్ కోటు నాదగ్గర ఇప్పుడు ఏమీ లేకుండా ఉత్త విశారిని చేశారని నా ప్రజల "భిక్షం"మీద మాత్రమే ఆధారపడి ఉన్నానని షోంబే అన్నారు.

క్యూబాపై అమెరికా, రష్యాదౌత్యసంప్రదింపులు సమాప్తి

ఐక్యరాజ్య సమితి, జనవరి, 9. (రాయిటర్)

క్యూబా వ్యవహారంలో అమెరికా రష్యాలు దౌత్య సంప్రదింపులు ముగిస్తూ ఒక అంగీకారానికి వచ్చినట్లు ప్రకటించారు అయితే ఉభయ పక్షాల ప్రధానమైన సమస్యలను మాత్రం అవసరమైనట్టుగానే ఉంచాయి.

క్యూబాలోమారణాయుధాలనుతిరిగి నెలకొల్పకుండా ఉండే నిమిత్తం తనిఖీ చేసే అవకాశాన్ని గురించిరష్యానుండి వాగ్దానం పొందడంలో అమెరికా విఫలమయింది.

క్యూబా దీవిపై దాడిజరుపరాదన్న రష్యా క్యూబాల కోరికను అమెరికా కూడా నిరాకరించింది.

రాజమండ్రిలో శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి ద్వితీయ వర్ధంతి

రాజమండ్రి, జనవరి 9 (పి టి ఐ)

కవిసార్వభౌమ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి ద్వితీయ వర్ధంత్యుత్సవం ఈనెల 12 తేదీన డాక్టరు టి కనకరాజు అధ్యక్షతన వీరేశలింగం టౌన్ హాలులో జరిగింది.

ఈసందర్భంలో జరిగిన సమావేశంలో స్వర్గీయ కృష్ణమూర్తి శాస్త్రి సాధించిన అనేక విజయాలను గురించి పలువురు వక్తలు ప్రసంగిస్తూ, తెలుగులో ఆయన అనేక విషయాలపై రచించినన్ని గ్రంథాలను ఏతెలుగు కవీ వ్రాయలేదనీ ఆయన అనేక విరుదులను బహుమతులను పొందారని అన్నారు.

ముందుగా కేంద్ర సమాచార, రేడియోశాఖల మంత్రి డాక్టరు వి. గోపాలరెడ్డి స్వర్గీయ శాస్త్రి గృహాన్ని సందర్శించారు,

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ రక్షణమండలి నిన్న ఇక్కడ సమావేశమై, నగర ప్రముఖుడు, దాత అయిన రాజా ప్రభాకరజీ మృతికి సంతాపాన్ని తెలిపారు.

నగరంలో వీధి శునకాల బెడద

నివారణకు చర్యలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జనవరి 9

జంట నగరాలలో వీధి శునకాల సంఖ్య విపరీతంగా పెరగడం మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు సమస్యగా పరిణమించినది.

లైసెన్సులు లేకుండా ఉండే శునకాలను చంపివేసే కార్యక్రమాన్ని అధికారులు తీవ్రంచేశారు. ఇటువంటి శునకాలను పట్టుకోడానికి నియమించబడిన ప్రత్యేక బృందాలు ప్రతివారా హైదరాబాదు ప్రాంతంలో సుమారు 800 నుండి వెయ్యివరకు, సికింద్రాబాదులో 1800 వరకు శునకాలను పట్టుకొంటున్నారు.

కార్పొరేషన్ అధికారులను ఇప్పుడు వేధిస్తున్న సమస్య ఏమిటంటే ఇక్కడి శునకాలను పట్టివేయగానే పొరుగు గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో శునకాలు వచ్చి చేరుతున్నాయి సికిందరాబాద్ మునిసిపల్ ప్రాంతాలలోకికంటోన్మెంట్ తత్పరిసరప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో శునకాలు వచ్చి చేరుతున్నాయి.

ఈ వీధి శునకాలు ప్రజలకు ప్రత్యేకించి బడిపండ్లు తిరిగివచ్చే పిల్లలకు ప్రమాదకరంగా పరిణమించడమే కాక రాకపోకలకు అవరోధంగాకూడా పరిణమిస్తున్నాయి ఈ శునకాలవల్ల పెక్కురోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి

ఈ శునకాలను చంపడానికి కార్పొరేషన్ ప్రస్తుతం హైదరాబాదులోని చుడీబజార్‌లో ఒకటి, సికిందరాబాదులోని కవాడిగూడలో ఇంకొకటి రెండు విద్యుచ్ఛక్తి యంత్రాలను ఏర్పాటుచేసినది. ఉచ్చువిగించి ఈ శునకాలను పట్టుకోవడం ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతి, ఈ విధంగా చికిత్స తప్పించుకొని తిరిగే శునకాలను అహార పదార్థాలలో విషం కలిపి పెట్టడం ద్వారా చంపెయ్యడానికి అధికారులు యత్నిస్తున్నారు

రోజూ 150 మందికి కాట్లు

ఈ శునకాల బెడద ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థం చేసుకోడానికి కుక్కకాట్లతో ప్రతిరోజూ సుమారు 150 మంది నగరంలోని ఆస్పత్రులకు చికిత్సకై వస్తున్నారన్న విషయం తెలుసుకుంటే చాలు.

ప్రస్తుతం నగరంలో కుక్కకాటుకు చికిత్సచేసే వైద్యాలయాలు రెండే ఉన్నాయి. ఒకటి ఉస్మానియా ఆస్పత్రిలోను మరొకటి కుమ్మరిగూడలోను ఉన్నాయి.

నగరంలో మరికొన్ని చికిత్సాలయాలను స్థాపించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి కాని వాటిని అమలు పరచడం కొన్ని ఇబ్బందులవల్ల సాధ్యం కావడంలేదు ఇందుకు వాడే వాక్సిన్‌ను శీతల వాతావరణంలో నిల్వచేసి ఉంచవలసి ఉంటుంది. ఎంత చక్కగా నిల్వచేసి ఉంచినప్పటికీ ఈ వాక్సిన్ అరువెలలకన్న ఎక్కువ కాలం బాగా ఉండదు. కాలదోషం పట్టిన మందు వాడటం ప్రమాదకరం కావచ్చు ఈ కారణంవల్లనే అవసరమైన పరికరాలు, వాటిని ఉపయోగించటానికి శిక్షితసిబ్బంది ఉన్న సంస్థలకే ఈ వాక్సిన్‌ను కేటాయిస్తున్నారు.

పెంపుడు కుక్కలకు వెళ్ళి ఎత్తకుండా వాక్సినేషన్ ఇచ్చి రక్షణ కల్పించడానికికూడా కార్పొరేషన్ ఏర్పాట్లు చేసినది. ప్రతియేడు ఒకప్రత్యేకవాక్సిన్ ఇచ్చినట్లయితే వాటికి వ్యాధులుసోకవు. కాని ఈ వాక్సిన్ సౌకర్యాన్ని పొందుతున్న యజమానులు చాలా కొద్దిమందే ఉన్నారు

ఇక కార్పొరేషన్ అధికారులను బాధిస్తున్న మరో విషయం ఏమిటంటే పెంపుడు కుక్కలలో చాలా వాటికి, లైసెన్సులులేవు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ప్రజలునుండుకు రావడం లేదట.

హిందీ "శిక్షక్" టీచర్లకు సెంకడరీగ్రేడు శిక్షణ నింగు మినహాయింపు

హైదరాబాదు జనవరి, 9 (ప ఎన్.ఎస్.)

హిందీలో "శిక్షక్" శిక్షణనింగుమ లొందినట్టి ఉపాధ్యాయులను సెకండరీ గ్రేడు శిక్షణనింగు కోర్సుకు పంపించారు. అట్టివారు కూడా విధిగా "ఇంగ్లీషు మెథడాలజీ" లో పరీక్ష నివ్వాలని నిర్బంధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు ఈ ఉపాధ్యాయులు కేవలం భాషలను నేర్పేవారే అనందున వారిపై విషయం నుండి మినహాయించాలని ఉపాధ్యాయసంఘం కోరింది.

పరీక్షలు దగ్గరలోనే ఉన్నాయి. డి. పి. ఐ. నుండి ఇంకా రావలసిఉన్నది.

22 లక్షల 50 వేల రక్షణ బాండ్ల అమ్మకం

నిజామాబాద్ జిల్లా లక్ష్యమని కలెక్టర్ ప్రకటన

నిజామాబాద, జనవరి 9 ఏ. ఎస్. ఎస్. 1963 మార్చి మాసాంతం లోపల నిజామాబాద జిల్లాలో 22లక్షల 50వేల రూపాయల విలువచేసే డిఫెన్సువారి ఫిక్సిటను అమ్మాలని నిశ్చయించినట్లు జిల్లా కలెక్టరూ నిజామాబాద ప్రజారక్షణ సంరక్షణశాఖలు ఐన శ్రీ కే. వి. నటరాజన్ తెలియ జేశారు.

క్రమబద్ధంగా సమర్థవంతంగా రాయదువిరాళాలసూగూర్చిన లెక్కలను నిర్ధారించేందుకు జిల్లాలోని ప్రతిభాగంలోనూఅధికారం కలిగిన ఏజంటులను తగువంఖ్యలో నియమించడం జరిగిందని వారు తెలిపారు.

నిధిసేకరణలోరకునసమర్థులైన వకళాకారులచేత సహాయక ప్రదర్శనలను ఏర్పాటు చేసేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈ నెల 16వ తేదీన గవర్నరు శ్రీ యస్. ఎం. శ్రీనివాస్, శ్రీమతి రాజకుమారి శ్రీనివాస్ సమక్షంలో కుమారికమల (కమలా లక్ష్మణ్) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రక్షణనిధికి చిత్రకళా సంఘం విరాళం

న్యూఢిల్లీ, జనవరి 9 (పి.టి.ఐ.)

ప్రధాని శ్రీ నెహ్రూ నివాసం వద్ద సాంస్కృతిక పంస్థ అయిన చిత్రకళా సంఘం వారు నేటి ఉదయం ఏర్పాటు చేసిన ఉత్సవంలో రక్షణనిధి విరాళం క్రింద రు. 2500, లను ఆయనకు సమర్పించారు.

ఢిల్లీలోను బయట ప్రాంతాలలోను ఈసంస్థకు చెందిన పాఠశాల విద్యార్థులు చిత్రించిన ప్రధాని బొమ్మలను ఆయన తిలకించారు.

గత నవంబరు 14వ తేదీన బాలల దినోత్సవ సందర్భంలో ఈ సంఘంవారు నిర్వహించిన బాలల రచన. చిత్రలేఖన పోటీకి వచ్చిన ఎంట్రీలనుండి పై చిత్రాలను ఎన్నిక చేసారు.

బాల కళాకారులతో ప్రధాని శ్రీ నెహ్రూ ఆయన గృహ ఆవరణలో ఉన్న "లాన్స్"లో కొద్ది నిమిషాల పాటు గడిపారు,

దక్షిణ రొడీషియాలో బహిరంగ సమావేశాలపై శాశ్వత నిషేధాజ్ఞలు.

సాలిస్‌బరి జనవరి 9 (రాయిటర్)

పెలవు దిశాలలోను, అదిపారాలలోను జాలసి అంతనూ బహిరంగసమావేశాలపై శాశ్వత నిషేధాన్ని అమలు పర్చనున్నట్లు దక్షిణ రొడీషియా ప్రభుత్వం నిన్న రాత్రి ప్రకటించింది.

వర్ ఎడార్ వైట్ హెడ్ ప్రభుత్వం చాలా సూపాల కీతం విధించిన నిషేధాజ్ఞలు యథాతథంగానే అమలులోనే ఉండగలవని ఈ ఆజ్ఞలకు మరోమూడు మాసాలపాటు పొడిగించడం జరుగుతుందనియాంతి భద్రతలు, న్యాయ మంత్రిత్వశాఖ ప్రతినిధి ప్రకటించారు.

రక్షణనిధిని దుర్వినియోగం చేయరాదు

ముఖ్యమంత్రి హెచ్చరిక

నల్లగొండ జనవరి 9 (ఏ. ఎన్. ఎస్)

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి పౌరసంఘాలలో జిలారక్షణ కమిటీ జిల్లాకు రక్షణ కమిటీ సమావేశంలో మొన్నటి ఆదివారం నాడు మాట్లాడుతూ సభ్యులు రక్షణనిధిని దుర్వినియోగం జరగకుండా చూడాలని అన్నారు.

రక్షణనిధిని సేకరించుటలో సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు తెల్పారు. నిధికి ఉదారంగా విరాళాలు ఇస్తున్నందుకు నల్లగొండజిల్లా ప్రజలను ముఖ్యమంత్రి అభినందించారు.

ఆహారోత్పత్తులు అధికంచేసి ధరలు పెరుగకుండా చూడాలని వారన్నారు

అదిలో నల్లగొండజిల్లా కలెక్టరు శ్రీ అల్లాయాఖాన్ రక్షణసంఘ సభ్యులను ముఖ్యమంత్రికి పరిచయం చేసి నల్లగొండ జిల్లా నిధిసేకరణలో నిర్ణయించిన లక్ష్యాన్ని చేరుకోగలదని అన్నారు.

జిల్లారక్షణ సంఘపు ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి కృతజ్ఞతలర్పించారు.

జిల్లాలలోని పత్రికా విలేకరుల సమస్యలు

డాక్టరు గోపాలరెడ్డికి విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 9 (పి.టి ఐ.)

కేంద్ర సమాచార రేడియోశాఖల మంత్రి డాక్టరు వి. గోపాలరెడ్డిని, పత్రికా విలేకరులు రహదారిబంగళాలో కలుసుకొని జిల్లా విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి నివేదించారు.

పత్రికా విలేకరులకు చెల్లిస్తున్న వేతనాలు వారి దారి ఖర్చులకు పోస్టేజి కాగితపు ఖర్చులకు కూడా చాలడం లేదని వారు మంత్రికి నివేదించారు.

ప్రభుత్వం ప్రస్తుతం నియమించిన వేతనాలబోర్డు జిల్లావిలేకరులు మినహా మిగిలిన వారికి సహాయ కారిగాఉండనీ కనుక రెండవ వేతనబోర్డు షరతులను రూపొందించే సమయంలో పై విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలిందని వారు ఆయనకు విజ్ఞప్తిచేసారు.

ఆయుర్వేద ఔషధ నిర్మాణ ప్రామాణికీకరణ సంఘ సమావేశం

మదరాసు జనవరి 9 (యు.ఎన్ ఐ.)

ఆయుర్వేద ఔషధ నిర్మాణప్రక్రియ ప్రమాణికీకరణ సంఘం ప్రథమ సమావేశం ఈనెల 10న మదరాసులో జరుగుతుంది.

కేంద్రప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి సుశీలానయ్యర్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఆమె ప్రసంగం ఇక్కడే ఉన్నారు.

ప్రామాణిక ఔషధ ప్రక్రియను ఔషధ నిర్మాణ ప్రామాణిక పద్ధతులు నిర్ధారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈసంఘాన్ని ఏర్పాటు చేసింది

ఈ సంఘానికి శ్రీనగర్ ఉపధి పరిశోధన కేంద్రానికి చెందిన కర్నల్ రామ్‌నాథ్ చోప్రా అధ్యక్షులు ప్రభుత్వ దేశీయ వైద్య పద్ధతి సలహాదారు డాక్టరు సి. జ్వారకానాథ్ ఈ సంఘానికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

బొపట్ల, వచ్చలతాండ్రపల్లి గ్రామాలలో విమానాల నుండి మందు చల్లే ఏర్పాటు

బాపట్ల, జనవరి 9

గుంటూరు జిల్లా వ్యవసాయాధికారి శ్రీ కే. రామమోహన రావు యీ ప్రాంతంలోని పరిసైరు రెండవ గంటకు తెనుగ్గ నివారణకై విమానాల నుండి మందు చల్లితే ఏర్పాట్లు చేయుటకు వంచాయతీ సమితుల అధ్యక్షులను ఒప్పించారు.

ఈ ఏర్పాటు ప్రకారం ఫిబ్రవరి మొదట్లో పరిసైరు రెండవ సంటకు బాపట్ల పంచాయతీ సమితి ప్రాంతంలో ఎనిమిదివేల ఎకరాలు వచ్చల తాండ్రపల్లి సమితి ప్రాంతంలో అయిదువేల ఎకరాలు పల్లపల్లి సమితి ప్రాంతంలో అయిదువేల ఎకరాలకు విమానం ద్వారా మందు చల్లుతారు.

నగరంమధ్యనుండి మిల్లుల తరలింపు ప్రతిపాదన

కార్పొరేషన్ పరిశీలన

హైదరాబాదు, జనవరి 9

(ఎ.యస్.యస్) నగర మధ్యంలో అక్రమంగా ఏర్పాటుచేసిన మూడు మిల్లులు, కలపఅడితలు, చాల్ మండీలను నగరం వెలుపలకు తరలించడానికి ప్రతిపాదనను నగరమునిసిపల్ కార్పొరేషన్ పరిశీలిస్తున్నది.

ఈ విషయమై 1963 లో కార్పొరేషన్ వర్షవత్య సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని కమీషనర్ శ్రీ లోకనాథం స్థాయీసంఘ దృష్టికితెస్తూ మూడు మిల్లులు నగరంలో జనసమ్మర్ధ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఉన్న కలప అడితీలను తొలగించి వరుసు పెట్టే ఫ్యాక్టరీలను కూడా తొలగించాల్సిన అవసరం కూడా ఉన్నదని తమ ప్రతిపాదనలో పేర్కొన్నారు.

పైదుకాణాలను ఫ్యాక్టరీలను తొలగించి వాటిని నగరం వెలుపల స్థలాలను ఏర్పాటు చేసే విషయంలో నగరం వెలుపల అవి వీలుగా చుట్టూ వ్యాపించకుండా ఉండేట్లు చూడాలన ఉత్తరుత్తరా నగరాభివృద్ధికి యివి ఆటంకంగా పరిణమించకుండా అక్కడ ఉండేట్లు చూడాలని శ్రీలోకనాథం కార్పొరేషన్‌కు మాచిలిపారు.

గుంటూరులో పట్టపగలు దోపిడి

25వేల నగదు ఆభరణాలచోరీ

గుంటూరు, జనవరి 9 [స్వ. వి.]

శ్రీ వి. బాలకోటీశ్వరుడు ఇంట్లో పట్టపగలు దొంగలుపడి 25,000 రూపాల రొక్కం, ఇంకా ఆభరణాలు దోచుకొని వెళ్ళిపోయారు.

పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

నగరంమధ్యనుండి మిల్లుల తరలింపు ప్రతిపాదన

కార్పొరేషన్ పరిశీలన

హైదరాబాదు, జనవరి 9

(ఎ.యస్.యస్) నగర మధ్యంలో అక్రమంగా ఏర్పాటుచేసిన మూడు మిల్లులు, కలపఅడితలు, చాల్ మండీలను నగరం వెలుపలకు తరలించడానికి ప్రతిపాదనను నగరమునిసిపల్ కార్పొరేషన్ పరిశీలిస్తున్నది.

ఈ విషయమై 1963 లో కార్పొరేషన్ వర్షవత్య సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని కమీషనర్ శ్రీ లోకనాథం స్థాయీసంఘ దృష్టికితెస్తూ మూడు మిల్లులు నగరంలో జనసమ్మర్ధ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఉన్న కలప అడితీలను తొలగించి వరుసు పెట్టే ఫ్యాక్టరీలను కూడా తొలగించాల్సిన అవసరం కూడా ఉన్నదని తమ ప్రతిపాదనలో పేర్కొన్నారు

రాష్ట్రంలో బియ్యం సేకరణ ధరను హెచ్చించే ప్రతిపాదన

కేంద్రం త్రోసిపుచ్చినట్టు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, జనవరి 9

రాష్ట్రంలో ప్రభుత్వం కొనుగోలు చేసేబియ్యంధరను హెచ్చించాలనే సూచనను కేంద్ర ప్రభుత్వం త్రోసిపుచ్చిందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేడిక్కడ తెలియచేశారు.

శ్రీ బలరామరెడ్డి రాష్ట్రంలో కొనుగోలు వ్యవహారలకు సంబంధించిన విషయాలపై కేంద్ర ప్రభుత్వాధికారులతో చర్చలు నేడిక్కడకు తిరిగి వచ్చారు.

అయితే. తూకం వేసే చార్జీని మణుగుకు 17 నయా పైసల బదులు 25 నయాపైసల వంతున చెల్లించడానికి కేంద్రంఅంగీకరించిందని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంనుండి దక్షిణ మండలం వెలవలకు ఎగుమతి చేసే వాణ్యమైన రకానికి చెందిన (బంగారు తీగెలు) బియ్యం కోటాను 10 వేలటన్నులనుండి 15 వేల టన్నులకు పెంచడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించిందని శ్రీబలరామరెడ్డి తెలిపారు.

ఎగుమతి కోటాను పెంచాలన్న విజ్ఞప్తిని మూడువెలతర్వాత పరిశీలించగలమని రాష్ట్రంలోని మిల్లుచార్లకు కేంద్రం తెలియపరించిందని కూడా పేర్కొన్నారు.

నూనె విత్తనాలకు 27 లక్షలు. పత్తిగింజలకు 6 లక్షల రుణాలను రాష్ట్రప్రభుత్వం కోరగా నూనె విత్తులకు 20 లక్షలున పత్తిగింజలకు 6 లక్షలుమంజూరు చేయడానికి కేంద్రం సమ్మతించినట్టు ఆయన చెప్పారు.

మంత్రి ఇంకాయిలా చెప్పారు:

వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలలో ముదుగు కాలువల మరమ్మత్తుల కొరకు యంత్రాల కొనుగోలుకై 26 లక్షల రూపాయిల విదేశ మారకం మంజూరు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం అభ్యర్థనను సానుభూతితో పరిశీలించడానికి కేంద్రం సమ్మతించింది. మైనర్ ఇరిగేషన్ పథకాలను నిర్మాణించడంలో యిప్పటి 10 లక్షల గరిష్ట పరిమితిని 15 లక్షలకు పెంచవలసిందిగా రాష్ట్రం సూచించింది.

మంత్రి చెన్నారెడ్డి పర్యటన

హైదరాబాదు, జనవరి 9.

పశ్రిజాళా, పంచాయతీ రాజ్యశాఖల మంత్రి డాక్టర్ ఎం, చెన్నారెడ్డి. జనవరి 11 వ తేదీ ఉ. 8 గంటలకు హైదరాబాదునుండి బైలుదేరి వరంగల్, ఎలకతుర్తి మార్గంగా భీమదేవరపల్లి వెళ్తారు అచ్చటఆయన కృత్రిమపిండోత్పత్తి కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. తరువాత మల్కనూరు, ముత్తారం, వాస్నాబాదు, హుజూరాబాదులలో పర్యటించి అదేరోజు రాత్రి 9, 15గంటలకు కరీంనగరం చేరుకుంటారు.

డాక్టర్ చెన్నారెడ్డి జనవరి 12 వ, తేదీన సుల్తానాబాదుకెళ్ళి అచ్చటనుండి కొలనూరుకు బైలుదేరుతారు. ఆయన పెద్దపల్లి కూడా సందర్శించి అచటనుండి రామగుండం. జనగాములకు వెళ్తారు. అదేరోజు రాత్రి హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ప్రణాళికా శాఖామంత్రి జనవరి 16 వతేదీ సా. 8-30 గంటలకు హైద్రాబాద్‌నుండి బయలుదేరి సూర్యాపేట వెళతారు. తరువాత పూర్వ విస్తరణ జిల్లాకు కు ప్రారంభోత్సవం చేసే నిమిత్తంఉయ్యూరువెళ్తారు జనవరి17 వ తేదీ రాత్రి 7-30 గంటలకు విజయవాడనుండి హైదరాబాదుకుబయలుదేరుతారు.

ఆయన తిరిగి జనవరి 19 వ. తేదీన ఉ 6-30 గంటలకు హైద్రాబాదునుండి బయలుదేరి కర్నూలు వెళ్తారు. తరువాత కడప, రాజంపేట మటపంపల్లి మాధవరం. మెదుకూరు. ప్రొద్దుటూరు. ఓబులరాజపల్లి అమ్మలమడుగులలోపర్యటించి జనవరి 23 వ తేదీ ఉ. 6. 15 గంటలకు తిరిగివస్తారు.

ఎంపైర్ స్టేట్ భవనంలో అగ్ని ప్రమాదం

న్యూయార్కు, జనవరి 9 (ఎ. పి.)

ప్రపంచంలో కంటా ఎత్తయిన ఎంపైర్ స్టేట్ భవనంలో 102 అంతస్తులలో అధమ మూడు అంతస్తులలోని ఆఫీసులకు అగ్ని ప్రమాదంవల్ల నష్టం సంభవించగా నేటి వేకువజాము ఘడియలలో ప్రజలు అభవనం నుండి ఖాళీ చేశారు.

ప్రమాదం సభవించిన మూడున్నర గంటల తర్వాత మంటలను అదుపులోకి తెచ్చినట్లు తెలుతున్నారు అయితే 20 నిముషాల తర్వాత అగ్నిమాపక దళం వారు 33వ అంతస్తులో తిరిగి మంటలు చూడడంతో యీ సౌధాన్ని రెండవ సారి మూసివేశారు.

ఈ ప్రమాదంలో ఎవ్వరూ గాయపడినట్టు యింత వరకు వార్త అందలేదు.

64, 65, 66 అంస్థులలోని కార్యాలయాలు అగ్నికి ఆహుతి అయినాయి.

కోల్వేజిపై దాడి చేస్తే భూదగ్ధ విధానం

షోంబే హెచ్చరిక

ఎలిజబెత్‌విల్, జనవరి 9

కమిటి సేనలు కోల్వేజిపై దాడి చేస్తే తాను భూదగ్ధ విధానాన్ని అమలు చేయనున్నానని ప్రెసిడెంట్ షోంబే నేడు హెచ్చరించారు.

అమెరికా నుండి మరి 2 రవాణా విమానాల రాక

న్యూఢిల్లీ, జనవరి 9 (పి.టి.ఐ.)

అమెరికన్ సైనిక వాయుసేనలో భాగమైన కెనడియన్ కారిబే మధ్యరకంరవాణా విమానాలు రెండుగత రాత్రి యిక్కడకు చేరుకున్నాయి.

సమున్నత ప్రదేశాలలో ఉపయోగపడే రెండు ఇంజన్లు కలిగిన యీ విమానాలను భారత సైన్యానికి అమెరికా నుండి తీసుకువచ్చారు.

అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రెత్ కెనడా హైకమీషనర్ డెస్టర్ రోనింగ్ నేడు పాలం విమానాశ్రయంలో యీ విమానాలను తనిఖీ చేశారు.

భారత వైమానిక దళం ప్రధానాధికారి ఏర్ మార్షల్ ఇంజినీర్, ఏర్ వైస్ మార్షల్ సంధా కూడా హాజరైనారు.

సైనికులను, తేలిక రకం శకటాలను రవాణా చేయడానికి ఈ విమానాలను ఉపయోగిస్తారు.

అస్ట్రియన్ కార్మికసంఘాల సమాఖ్యచే ఆంబులెన్సు కారు బహూకరణ

న్యూఢిల్లీ జనవరి 9

ఆస్ట్రియన్ కార్మిక సంఘాల సమాఖ్య భారత దేశరక్షణ కృషికిగాను అన్ని హంగులూ గల ఒక అంబులెన్సు కారును వియన్నాలోని భారత వాణ్య ప్రతినిధి శ్రీ పి. జాస్‌గుప్తాకు యిటీవల బహూకరించారు.

న్యూఢిల్లీ, జనవరి 9

కేంద్ర ఆరోగ్య ఉపమంత్రి డాక్టర్ డి. యస్. రాజు జాతీయ రక్షణనిధికిగాను తూర్పు గోదావరి జిల్లా యువజన కాంగ్రెసు సంఘం తరఫున 1975 రూపాయల చెక్కును నేడు శ్రీమతి ఇందిరా గాంధికి సమర్పించారు.

పాంబిమ్, జనవరి 9

ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడినందుకుగాను యిటీవల 50 రూపాయలు బహూకరించబడిన ఒక రైలుబండి డ్రైవరు ఆ బహుమతి మొత్తంలో సగభాగాన్ని జాతీయ రక్షణనిధికి సమర్పించారు.

ఆయన గోవాకు చెందినవారు. పేరు జె. పి. డిసిజ్ రైలు వస్తూండగా రైలు పట్టాలపై పడివున్న శ్రీ గజానన శాంతారామ్ నాయక్ ప్రాణాన్ని ఆయన కాపాడారు. ఆ డ్రైవరు రైలు బండిని ఆపి, శ్రీ నాయర్ ప్రాణాన్ని కాపాడారు.

నిరాయుధీకరణ సమావేశం

ఒకనెల వాయిదా వేయాలని అమెరికా సూచన

జినీవా, జనవరి 9

నిరాయుధీకరణ చర్చల పునఃప్రారంభాన్ని ఒక 30 రోజులపాటు వాయిదావేయాలని అమెరికా సూచించింది.

లయన్స్ క్లబ్ తరఫున గవర్నర్‌కు రు. 8 వేల చెక్కు సమర్పణ

హైదరాబాదు, జనవరి 9

ఉస్తాద్ విస్మిల్లా ఖాన్ మెహబాయ్ కచేరీద్వారా లభించిన ఆదాయం, హైదరాబాద్ లయన్స్ క్లబ్ యిచ్చిన విరాళాలను కలుపుకొని మొత్తం 8 వేల రూపాయిలచెక్కును క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ కె. ఆర్. నందగోపాల్ నిన్న గవర్నర్ శ్రీయస్. యం. శ్రీనగేశ్‌కు బహూకరించారు.

సికిందరాబాదుకు చెందిన శ్రీ జెమెర్ లాల్ గోవర్ధన్ నిపాయిల కొరకు విరాళంగా యిచ్చిన 41 బ్లాంకెట్లను కూమి గవర్నరకు అందచేశారు.

1963-64లో నేపా అభివృద్ధికి రు. 155 లక్షల కేటాయింపు

షిల్లాంగ్, జనవరి 9 (పి. టి. ఐ.)

1963-64 సంవత్సర కాలంలో నేపా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం 155 లక్షల రూపాయలను ప్లానింగ్ కమిషన్ కేటాయించింది. వర్తమాన సంవత్సరానికి కేటాయించిన మొత్తం రూ. 127 లక్షలు.

చైనీస్ దురాక్రమణవల్ల నేపాలో అభివృద్ధి కార్యకలాపాలు రెండువెలల పూర్తిగా స్తభించాయి. చైనాదండయాత్రకు గురైన ప్రాంతాలలో తిరిగి యథాపూర్వ పరిస్థితిని నెలకొల్పి అభివృద్ధి కృషిని శరవేగంతో తిరిగి కొనసాగించడానికి అధికారులు విర్విరామంగా యత్నిస్తున్నారు.

కమ్యూనికేషన్లు, వ్యవసాయం అభివృద్ధికి వర్తమాన సంవత్సరంలోను, వచ్చేసంవత్సరం కూడా అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది

నేపాలోని వివిధ డివిజన్లలోను సమాజాభివృద్ధి బ్లాకుల సంఖ్య పెంచడానికి ప్రయాణీకుల సరకుల రవాణా సౌకర్యాల నిర్వహణ వసాకార సంస్థల ఏర్పాటును ప్రోత్సహించాలని అధికారులు సంకల్పించారు. సమాజాభివృద్ధి బ్లాకుల సంఖ్యను 28నుంచి 41 పెంచడం జరుగుతుంది. దీనితో నేపా అంతటికీ సమాజాభివృద్ధి కార్యక్రమం విస్తృతమౌతుంది.

బెంగుళూరుకు కొత్త విమాన సర్వీసు

హైదరాబాద్, జనవరి 9

హైదరాబాద్‌నుండి బెంగుళూరుకు "ఫాకర్ ఫ్రెండ్‌షిప్" విమానంలో గంటన్నర ప్రయాణండకోటా విమానం కంటె ఫాకర్ ఫ్రెండ్‌షిప్ అధికతయను రుజువు పరచింది

ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషను ప్రయోగాత్మకంగా నేడు ఏర్పాటు చేసిన ఫ్రెండ్‌షిప్ విమాన ప్రయాణంలో ప్రత్యేక ఆహ్వానితులు పత్రికా ప్రతినిధులు ప్రయాణంచేశారు.

విమానంలోకూర్చుని దిగువ దృశ్యాలను నిరాటంకంగా చూడగలగడం యీ విమానం ప్రత్యేకత.

విమానం పూర్తిగా ఏర్-కండిషన్డ్ సౌకర్యంతో కూడింది. ఈ విమానంలో 36 నుండి 40 మంది వరకు ప్రయాణం చేయవచ్చు.

ఇది 15 వేలమండి 20వేల అడుగుల ఎత్తులో గంటకు 240 మైళ్ళ వేగంతో పోతుంది. కొద్ది దూరం ప్రయాణాలకు యీ విమానం అత్యంత సౌకర్యవంతంగాఉంది.

ప్రయాణీకులకు యితోధిక సౌకర్యాలతో మరింత త్వరితమైన సర్వీసుకు కలిగించాడానికై ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్ బొంబాయి - హైదరాబాద్ - బెంగుళూరు- కోయంబత్తూరు-, బెంగుళూరు-మద్రాసుమార్గాల ఫాకర్ ఫ్రెండ్‌షిప్ విమానాన్ని నేడు ప్రవేశపెట్టింది.

చర్చలు ఫలప్రదం

జకార్తాకు బయలుదేరుతూ శ్రీ సుబాండ్రియో ప్రకటన

హాంకాంగ్, జనవరి 9

హాంకాంగ్‌లో రెండు రోజుల పర్యటన నిమ్మట ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో నేడు జకార్తాకుబయలుదేరి వెళ్ళారుజకార్తాకు బయలుదేరి వెళ్ళడానికి ముందు హాంకాంగ్ విమానాశ్రయంలో ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తన పెకింగ్ పర్యటన ఫలప్రదమైందని చైనా నాయకులతో తాను ఒక్క విషయం వివరంగా చర్చించానని ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకున్నామని అన్నారు.

నెహ్రూతో చాగ్లా చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 9

బ్రిటన్‌లో భారత హైకమిషనర్ శ్రీ యం. సి. చాగ్లా నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. బ్రిటన్ ఆయుధసహాయం విషయమై సమాలోచనలు జరిపే నిమిత్తం భారత ప్రభుత్వం ఆయన్ను లండన్ నుండి పిలవనంపింది.

రక్షణ సామగ్రుల ఉత్పత్తి విస్తరణ

(1వ పేజీ తరువాయి)

కృతమై ఉన్నంతమాత్రాన ఆందోళన చెందవలసిన అగత్యంలేదని ఆయన అన్నారు.

బెంగాల్ పేరిట ఒక రెజిమెంటును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందాఅనిప్రశ్నించగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి నుంచి ఈఅభ్యర్థనపత్రం ఒక ప్రతిపాదన తమకు అందిందనీ దీనిని పరిశీలించగలమని తాను హామీ ఇచ్చానని ఆయన సమాధానమిచ్చారు

చర్చలు ద్వారా సరిహద్దు వివాద పరిష్కారానికి అవకాశం లేకపోలేదు.

1962సెప్టెంబర్ 8వతేదీనాటిస్థితులకు ఉపసంహరించుకోవడానికి చైనా అంగీకరిస్తే సంప్రదింపుల ద్వారా సరిహద్దు వివాద పరిష్కారానికి అవకాశం లేకపోలేదని ఆయన అన్నారు.

22వ అఖిల భారత చిత్రకళా ప్రదర్శన

గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీ నవాజ్ జంగ్ ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 9

హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ, ఎగ్జిబిషన్ సొసైటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన 22 వ అఖిలభారత చిత్రకళా ప్రదర్శనానికి గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీనవాజ్ జంగ్ నేడు పారిశ్రామిక ప్రదర్శన మైదానంలో ప్రారంభోత్సవం జరిపారు.

"జీరోఅవర్" పేరునగల చిత్రం ఉత్తమ చిత్రంగా నిర్ణయమై నాకు లభించిన వ్యర్థపతకాన్ని కళాకారుడైన శ్రీ సి. హెచ్. న్యూరప్రకాశ్ జాతీయరక్షణనిధికి విరాళంగా సమర్పించారు. ఉత్తమ చిత్రానికిగాను రెండు సారిన్ల బరువుగుల స్వర్ణపతకాన్ని 250 రూపాయల నగదు బహుమానాన్ని సొసైటీవారుప్రదానంచేశారు. శ్రీసూర్యప్రకాశ్ రాష్ట్ర సమాచార శాఖలో ఉద్యోగి.

బహుమానంగా లభించిన మెడల్‌ను విరాళంగా సమర్పించిన శ్రీ సూర్యప్రకాశ్‌ను అభినందిస్తూ దేశంలోని చిత్రకారులు కూడా దేశరక్షణ కృషికి యథోచితంగా సేవ చేస్తున్నారని శ్రీ మెహదీ నవాజ్ జంగ్ అన్నారు.

ఎగ్జిబిషన్ సొసైటీవారు చిత్రకారుల నిమిత్తం ఒక స్టూడియోను నెలకొల్పాలనీ, రాష్ట్ర లలితకళా అకాడమీతో కలసి సంయుక్తంగా చిత్రకళపై ఒక పత్రికను నడపాలనీ గుజరాత్ గవర్నర్ సూచించారు.

హైద్రాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ యల్. యస్. గుప్త అతిథులకు స్వాగతం చెప్పారు. సంయుక్త కార్యదర్శి శ్రీ మధుసూదనరావు నివేదికను సమర్పించారు. ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి శ్రీ వి. దయాకర శాస్త్రి వందన సమర్పణ గావించారు.

దేశం వివిధ ప్రాంతాల నుంచి 125 మంది చిత్రకారులు పంపిన 330 చిత్రాలు ఈ ప్రదర్శనానికి రాగా అందులో 114ను పారిశ్రామిక మైదానంలోని ఆర్ట్ గేలరీలలో ప్రదర్శిస్తున్నారు, ఈనెల 27వతేదివరకూ రోజూ సాయంత్రం 5నుంచి 9వరకు చిత్రప్రదర్శనం తెరచి ఉంటుంది.

దిగువ పేర్కొన్న ఆయుగురు చిత్రకారులకు 250 రూపాయలు వంతున నగదు బహుమతులు లభించాయి, శ్రీజయంత్ పరిఖ్ (బరోడా) శ్రీ కె. లక్ష్మణ్ గౌడ్ శ్రీమతి ఫరూఖ్ రిఫాకత్, కుమారి ఉర్మిళాషా. శ్రీ రహంతుల్లా (మద్రాస్) శ్రీ టి. విశ్వనాథం (మద్రాసు).

ఇనప గొట్టాలతోను, ఒక స్త్రీతోను, భారత వాహినుని రూపాకృతిని కల్పించిన శిల్పి శ్రీ షాహజాన్ హాజన్‌కు 250 రూపాయల నగదు బహుమతి లభించింది.

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీలో బంట్రోతుగా పనిచేసే ఎమ్.ఎ. కరీమ్ చిత్రించిన రెండు చిత్రాలు ఈ ప్రదర్శనంలోని ఒక ప్రత్యేకత.

చైనా దండయాత్ర అన్యాయం, అధర్మం

జపాన్ ఉన్నత మతాధిపతి నిరసన

పాట్నా జనవరి 9

జపాన్‌లో ఉన్నత మతాధికారి మహామహిం పూజి, భారత దేశంపై చైనా దండయాత్రను "అధర్మం, అన్యాయమని" ఖండించి చైనాతో ఇండియా నిర్వహిస్తున్న పోరాటంలో ఈ దేశం యెడల తాను భూతిని ప్రకటించారు.

రెవరెండ్ పూజి—జపాన్ బుద్ధమహా సంఘానికి పీఠ అధ్యక్షులు కూడాను-భారత దేశపు శాంతి తటస్థ విధానాలను ప్రశంసించారు. దుబాషి సహాయంతో పత్రికా విలేఖరులతో నిన్న మాట్లాడుతూ ఆయన యీరాష్ట్రనిష్ఠురాలనుండి ప్రపంచాన్ని బయటకు నడపగలిగింది ఒక్క భారతదేశం మాత్రమేనని ప్రజలు ఆశాంక్షిస్తున్న శాంతి భద్రతలను యేర్పాటు చేయుటలో ఈ దేశం సాయం చేయగలదనీ చెప్పారు.

ప్రసుతం ఈ దేశంలో పర్యటిస్తున్న ఈ జపాన్ ఉన్నత మతాధిపతి చైనా, ఇండియా సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరించబడాలనికోరారు అవసరమైతే చైనా వారిని యెదురుకొని వారి వాదన తప్పని ఒప్పించటానికి "విశ్వశాంతి"పేనమ యేర్పాటు చేయుటలో తాను సహాయం చేస్తానని ఆయన చెప్పారు. చైనీయు లందరూ హృదయంలో బౌద్ధమతం మీద నమ్మకమున్నవారేనని ప్రస్తుత ప్రభుత్వం ఆదేశంలో మతాన్ని నాశనం చేయుటలో విజయవంతం కాలేక పోయిందని గూడా ఆయన అన్నారు.

అభివృద్ధి పథాన నేపా ప్రజల యాత్ర

అది 1947వసంవత్సరం-భారతావనికి దాస్యశృంఖలాలు తొలగిపోయి స్వాతంత్ర్యం సిద్ధించిన చిరస్మరణీయమయిన సంవత్సరం. దేశ ప్రజలలో కొందరు అప్పటికి ఆర్థికంగా పరమ దౌర్భాగ్య స్థితిలో ఉన్నారు. వారెవరో కాదు. ఈనాటి ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతపు ప్రజలే. సారుగున అస్సాం రాష్ట్రంలోని కొండ ప్రదేశాలలో ప్రజలకి విదేశీ మిషనరీలు జేవట్టిన సంక్షేమ కార్యక్రమాలవల్ల ప్రయోజనం లభించడమంటూ తటస్థించింది. కాని ఈ నేపా ప్రజలు మాత్రం, పాపం, ఎక్కడో విసిరివేసినట్టుగా పేరయి పోయినారు వారి పిల్లలకి చదువు సంధ్యలు చెప్పించుకోడానికి పాఠశాలలే ఉండేవి కావు. ఏదయినా జబ్బు చేసే మందివ్వడానికి ఆస్పత్రులే ఉండేవి కావు. పంటలు పాడై పోతే వెళ్ళి సలహా ఇవ్వడానికి గానీ, సహాయపడడానికిగానీ ఎవరూ లభించే వారు కారు. ఒక్క మాటలో చెప్పాలంటే వారు కేవలం వారి వ్యయం శక్తిస్థోమతులపైన ఆధారపడి జీవించవలసి వస్తూ ఉండే దన్నమాట. కాని, ఈ పరిస్థితి ఎంతో కాలం సాగలేదు లెండి. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఈ ప్రదేశానికి ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ అంటూ సర్వాటు చేసింది. దానితో క్రమక్రమంగా అక్కడి గిరిజనుల జీవన విధానంలో ఒక విధమయిన విప్లవం రావడం మొదలయింది.

రాకపోకల సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యం చూపడమయింది. సరిగా అదే ఆరు సంవత్సరాల కాలంలో నేపాలోని దారాపు అన్ని మండలాల మంచీ కూడా అస్సాంలోని మైదాన ప్రదేశాలకు జీప్‌లు వెళ్ళడానికనువయిన రోడ్లు పడ్డాయి. అతి చిక్కులమారి ప్రాంతం గూడా "వౌరు శిబిరం" నుంచి "తవాంగ్" దాకా రోడ్డుపేయడం 1959-60 సంవత్సరంలో పూర్తి అయింది. ఇందులోనమని మన ఇంజనీర్లు "పరిలా" నేలా కనుమలమీదుగా ఈ రోడును కొలచవలసివచ్చింది. ఈ రెండు కనుమలు ఎంత ఎత్తున ఉన్నవీ తెలుసు కుంటే ఈ రోడ్డును వేయటం ఎంత కష్టమయిన పని అయినదీ బోధపడుతుంది.

రోడ్లుపడగానే వెంటనేనేపాలోఅంతటా పాఠశాలలుఏర్పాటయినాయి. ఈనాడు భారతదేశంలోని అనేక విశ్వ విద్యాలయాలలో నేపానుంచివచ్చిన విద్యార్థులు తటస్థపడతారు మన కి. ప్రజా రోగ్యరంగంలో కూడా ఎంతోచెప్పుకోతగిన అభివృద్ధిని సాధించడం జరిగింది. నేపా మొత్తంమీద ఈనాడుతగిన అర్హతలుగల వైద్యులు అందుబాటులో లేని ప్రదేశం ఏదీలేదు, ప్రతి గ్రామంలోనూ ఇప్పుడు వ్యవసాయశాస్త్రంలో నిపుణులున్నారు. వారు ఇక్కడి ప్రజలకి మెరుగయిన వ్యవసాయ పద్ధతులను బోధిస్తారు.

నేపా ప్రజలు నేత పనిలో సిద్ధహస్తులు ఈ వృత్తి ఇప్పుడక్కడ మంచి కట్టుదిట్టమయిన శాస్త్రీయ పద్ధతుల ప్రకారం నిర్వహిస్తున్నారు. ఇటీవల చైనా దురాక్రమణ మొదలయ్యే సమయానికి కనీసం అయిదువందల మంది బాలికలయినా నేతపనిలో తరిఫీదు పొందుతూ ఉన్నారు.

నేపా ప్రాంతం అభివృద్ధి అనేది ముందుగా అనుకున్న ఒక పథకం ప్రకారం సాగింది. "నేపా విధానం" అని కూడా ఈ పథకం ప్రచారంలోకి వచ్చింది. అక్కడి ప్రజలని ఘట్టాల వారీగా అభివృద్ధి పథంవైపుకు మళ్లించడ మయింది. అయితే ఈ అభివృద్ధి అనేది వారి సంప్రదాయాలకు అనుగుణంగానే ఉండేందుకు బహు జాగ్రత్త వహించారు. ఇక్కడ అనుసరించిన విధానంలో కీలకం అల్లా ఇదే. ఇక్కడి గిరిజనులు స్వతస్సిద్ధంగా పాటిస్తూ వచ్చిన ఆచారాలకూ, విలువలకూ వారి ప్రగతికి తూకం చెడకుండా చూసేందుకే ఎంతో శ్రద్ధ వహించడం జరిగింది. మోతాదుకు మించి అతి త్వరగా అభివృద్ధిని తీసుకువచ్చి పెట్టి సంప్రదాయానుగుణంగా వస్తున్న వారి గిరిజన జీవన విధానపు గమనానికి ఒడుదుడుకులు తెచ్చి పెట్టడం అనేది భారత ప్రభుత్వ అభిమతం కాదు.

సాంస్కృతికంగా చూస్తే నేపాలోని గిరిజనులు ఎంతో నాగరికులు అనీ చెప్పవలసి ఉంటుంది. వారిలో చాలా మందికి ఆటపాటలంటే అమితమయిన మక్కువ. హాస్యరసం వారిలో సమృద్ధిగా ఉంది. ప్రకృతి సిద్ధంగా అభివేచక్కటి పువ్వులు-ఇంకా అలాంటి స్వల్పమయిన వారితో నే ఆనందం అనుభవించగల రమ్యులు నేపా ప్రజలు.

భారత ప్రభుత్వం అనుసరించిన "నేపా విధానం" ఫలితంగా దేశంలో మిగతా పౌరులకిగల హక్కులు వీరికి కూడా అందుబాటులోకి వచ్చినయ్. కాని అంత మాత్రంచేత వారి జీవన విధానానికి మొత్తం మీద ఏవిధంగామాటంగం కలుగలేదు ఇప్పుడు ఈ ప్రజలలో కొందరయినా చైనావారి ఆక్రమణ అంటే ఏమిటో చవిచూశారు. చైనావారు తమకుచేజిక్కిన ఈ కొద్ది మంది నేపా గిరిజనులనుపట్టుకుని భారతదేశంనేపాలో సామ్రాజ్య విధానాన్ని అనుసరిస్తున్నది జాగ్రత్త అనిచెప్పారట. కాని పాపం వారిమాటలన్నిటినీ నేపావాసులు పెడచెవిపెట్టారు. కారణం ఏమంటేనా అత్యటికై వారు భారత మాతృభూమిలుగా అభివృద్ధి కార్యక్రమం మొదటి ఘట్టాన్ని ముగించ యున్నారు.

నేపాలో చైనా ముష్కరుల హింసాకాండ

దిరాంగ్‌జాంగ్ ఆసుపత్రి లూటీ

న్యూఢిల్లీ, జనవరి 9

నేపాలో కామెంగ్ డివిజనులో బొండిలా, దిరాంగ్ జాంగ్‌ల మధ్య గ్రామాలలో చెల్లా చెదురుగా పడివున్న స్థానిక ఆదివాసుల మృతకళేబరాలు చైనా ముష్కరుల క్రూర హింసాకాండను ప్రతిబింబిస్తున్నాయని అక్కడి దృశ్యాలు హృదయ విదారకంగా వున్నాయనీ ఎక్స్‌ప్రెస్ న్యూస్ సర్వీసు విలేఖరి యు.ఆర్. వేగిల్ దిరాంగ్ జాంగ్ నుంచి పంపిన వార్తలు తెలియజేశారు.

దిరాంగ్ జాంగ్‌లో ప్రతిభావిలేఖరుల బృందం పర్యటించినప్పుడు చైనీయులతో పోరాడించనందుకు వారు తమ ప్రాణాలను పోగొట్టుకోవలసి వచ్చిందని అక్కడి ప్రజలు చెప్పారు

మీజో జాతి ప్రజల ఆవాసాన్ని కనుక్కునేందుకు చైనీయులు తీవ్ర ప్రయత్నంచేశారు. కాని వారి ప్రయత్నాలు విఫలమవడంతో, బొండిలాకు ఆగ్నేయమూలలో దాదాపు ఎనిమిది మైళ్ల దూరంలోవున్న ఒకగ్రామాన్ని తగులబెట్టారు, చాలామంది ఆదివాసులు అడవులలో తలదాచుకోవలసి వచ్చింది,

స్థానిక ప్రజలకు బెదిరింపు

"ఈ ప్రాంతాలు మావే అని భారత ప్రభుత్వం ఒప్పుకుంటేనే తప్ప మేం మళ్లీ యిక్కడకు వస్తాం; జాగ్రత్త" అని చైనీయులు తాము ఉపసంహరించుకొంటున్న ప్రాంతాల ప్రజలను బెదిరించారు.

వారు వ్యంగ్యధోరణిలోదిరాంగ్ జాంగ్ అనువతిథిలో "భారతచైనాల శాశ్వత మైత్రిని ప్రబోధించిన ఒక పెద్ద బోర్డును కట్టారు. అయితే, ఆ అనువతిథిని దురాక్రమణ దారులుపూర్తిగాలూటిచేశారు. స్థానిక ప్రజల ఆహారపదార్థాలనూ, పశుగణాన్ని కూడా వారు దోచుకు పోయారు

పెకింగులో జాతీయ అల్పసంఖ్యాక వర్గాల శిక్షణ సంస్థలో తర్ఫీదు పొందిన దుష్ప్రచార రంగం నాయకులు రాత్రివేళలో యీ గ్రామాలకువచ్చి అమాయక ప్రజలను భయపెట్టారు.

ఆ ప్రాంతాలలో పాలనా తిరిగి ఏర్పడడంతో ప్రజలలో తిరిగి విశ్వాసం ఏర్పడింది.

కామెంగ్ డివిజన్‌లో ముఖ్యమైన జాతి అయిన మోంపాల మతాచారాలనూ, ధార్మిక భావాలనూ కూడా చైనీయులు సరుకుచేయలేదు. చైనీయులు అక్కడ తిష్ఠవేసిన సమయంలో దిరాంగ్‌లో మోంపాల ప్రధాన విహారమైన 150 ఏళ్లక్రితంనాటి గోంపాను వారు సైనిక స్థావరంగా మార్చివేశారు. ఆ విహారం చుట్టుప్రక్కల ఇళ్ళను సైనికోద్యోగుల వసతిగృహాలు చేశారు.

నేపాలో పాలనా పునఃస్థాపిత మైన ప్రతిచోటా స్థానికప్రజలు భారతీయాధికారులకు ఘనమైనఆర్థికస్వాగతమిచ్చారని జేత్‌పూర్ నుంచి "హిందూ" పత్రిక ప్రత్యేకవిలేఖరి వ్రాశాడు

చైనీయులు ఆయాప్రాంతాల నుంచి వెనక్కు వెళ్లిపోతూ తేలికి దక్కిన ప్రతి అమూల్యమైన వస్తువునూ తమ వెంట తీసుకుపోయారని బొండిలాలో పలవేసే భవనాలన్నిటిని లూటీ చేశారని దిరాంగ్ జాంగ్ నుంచి వచ్చిన తొలి వార్తలవల్ల తెలుస్తోందని ఆ విలేఖరి వ్రాశారు.

లడక్‌లో మన సైనికుల ధైర్య పరాక్రమాలు

ఇటీవల లడక్‌లోని యుద్ధరంగాలను సందర్శించి వచ్చిన ఒక భారతీయ సైనిక పరిశీలకుడు పరాక్రమవంతులైన మన జవాన్లూ అధికార్లూ ప్రబ్బుండమైన శత్రుసేనా హానులనూ, వారి వ్యూహాలనూ జిత్తులనూ, ప్రతిఘటిస్తూ వీరోచితంగా పోరు సలిపింది వర్ణించారు.

మేజర్ సహిజాన్‌సింగ్ నాయకత్వాన జవానుల దళం ఒకటి ఒక కొండకొమ్ముపై స్థావరం ఏర్పరచుకుని చుసూల్ వద్ద ఒక కీలకమైన రోడ్డును కాపలాకాస్తోంది. అప్పుడు చైనీయులు రోడ్డును స్వాధీనపరచుకోవడం కోసం చుసూల్ విమానాశ్రయం చుట్టూ దండయాత్రలు ప్రారంభించారు, నవంబరు 18వ తేదీ ఉదయం చైనీయులు ఇరుపార్శ్వాలవున్న రెండుపటాలలపై ఏకకాలంలో దాడిసాగించారు. వారు మొదట చేసిన దాడిని రెండు వైపులనుంచి తిప్పికొట్టడం జరిగింది. చైనీయులు తమకు కలిగిన నష్టాలకు లెక్కచేయకుండా మళ్లీ దాడిసాగించారు. మొదట ఎడమ వైపున పటాలంవున్న ప్రాంతంలో పోరు భీషణంగా సాగింది చైనీయులు వత్తిడి ఏ మాత్రం తగ్గలేదు. ఎడమ వైపున జమేదార్ సూర్జా శమ్రిమూకలను కాల్పులతో నుగ్గుచేసి చైనీయులకు అతి దేరువులో ధైర్యంగా పోరుసాగించి చివరకు పోరాటంలో అసువులర్పించారు

వెండి వాయిదా వ్యాపారంపై నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 9

వెండిలో వాయిదా వ్యాపారాన్ని తక్షణం నిషేధిస్తూ భారత ప్రభుత్వం నేడు ఒక ఉత్తరువు జారీచేసింది.

వెండి ధరలో స్వెక్యు లేషన్‌ను అరికట్టడానికై భారత ప్రభుత్వం ఈచర్య కైకొన్నది.

అమర వీరు

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ : 4255
100 నుంచి 9 మీ తూకి

బుధవారం 9-1-1963

పన్నబియ్యం కొ:	48-00	55-00
పన్నబియ్యం పా:	59-00	75-00
ముతక బి:	44-00	46-00
అక్కుళ్ళు కొ:	45-50	46-00
అక్కుళ్ళు పా:	53-00	56-00
19 రెం బి:	48-00	52-00
24 రెం బి:	64-00	65-00
యం కె. కె.	62-00	68-00
కనుమ బి.	49-00	
కనుమ పా:	58-00	59-00
ధిట్టి బోగాలు	62-00	—
కె. 12 బి:	57-00	58-00
తెల్ల బొన్నలు	55-00	60-00
చట్టి " 2 రకం	28-00	36-00
పచ్చ "	33-00	35-00
పసుపు	150-00	171-00
పెద్ద కందులు	46-00	49-50
ఎర్ర కందులు	40-00	41-00
పెసలు	45-00	49-00
మినుములు	62-00	68-00
పెసరలు	50-00	52-00
ఉలవలు	29-00	30-00
శెనగలు	47-00	55-00
మిర్చి	180-00	200-00
చింతపండు	75-00	118-00
ఉల్లిగడ్డ	35-00	42-00
గోధుమలు బి:	60-00	72-00
మరపట్టి గోధుమలు		
కుసుమలు	63-00	67-00
నువ్వులు	90-00	115-00
యిలాతి పలుకు	62-00	68-00
పెద్ద యిలాతి	85-00	87-00
అముదాలు	59-00	61-00
పత్తి గింజలు	37-00	
మూనె	15-75	16-00
పెద్ద కందిపప్పు	70-00	72-00
చిన్న కందిపప్పు	64-00	66-00
మినుప పప్పు	88-00	90-00
పెసర పప్పు	63-00	67-00
శెనగ పప్పు	51-00	60-00
పిరి శెనగ పప్పు	71-00	72-00
లంక పప్పు	45 00	51 -00
ధనియాలు	45 -00	50-00
ఇలాతి		—

దెబ్బడి భూమయ్య, నారాయణ
వెండి బంగారం నగల వర్తకులు
ఏడవంట్ బజార్
ఫోన్ 5280

తేజావు బంగారం	107-50
కిసాన్ మార్కు కిళ్లలు	107-75
వెండి కిలో	211-00
10 గ్రాములు	2-13
వెనరస్	85-00

బొంబాయి మార్కెట్

బొంబాయి జనవరి 9

బులియన్ కడ్డి రెడి	214-30
వాయిదా	213-80
బంగారం రెడి	102-00
వాయిదా	—
వెనరస్	80-50

మూనె గింజలు రెడి

వేరుపెనగ పెద్ది	39-25
నిజాం	39-37
కోరమాండల్ రెడి	41-00

మూనె గింజలు [వాయిదా]

అలిగె పెద్దవి)	37-7
" చిన్నవి	36-50
ఆముదాలు (మద్రాసు)	32-25
" పెద్దవి	31-50
వేరుపెనగ మూనె	16-50
కొబ్బరి మూనె	30-75
అలిగె "	16-20
ఆముదం (మొదటి రకం	14-40
" (రెండవ రకం)	14-05
పుదీన	120-00
పాదరసం	2400-00
కర్పూరం	17-50
లవంగాలు	315-00
మిరియాలు	141-00
రాగిముద్ద	540-00
సీసం	163-00

ఎడమవైపు చిత్రం: గత నెల 24 వ తేదీనాడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి గుంటూరు డైరీనేజి పథకానికి ప్రారంభోత్సవం జరిపిన దృశ్యం కుడివైపు చిత్రం: తెనాలిలో గత నెల 28 వ తేదీనాడు ముఖ్యమంత్రి తనకు వేసిన పూలమాలను వేలం వేయగా పాటలో గెలిచిన వ్యక్తిని ముఖ్యమంత్రి ఆ మాలతో అలంకరిస్తున్న దృశ్యం

కరీంనగరంలో అంబు లెన్సు ట్రైనింగు

కరీంనగరం జనవరి 9 (ఏ ఎన్ ఎస్)

కరీంనగరం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి 61 పౌరులు సెంటుజాన్ అంబ్యులెన్సు ట్రైయినింగు కొరకు రిజిష్టరు చేయించుకొన్నారు. అంబ్యులెన్సు ట్రైయినింగు పరీక్షలో 120మంది ఉత్తీర్ణులైనారు.

156 మంది పౌరులు రక్తదానం చేసామని పేర్లు వ్రాయించుకొన్నారు. వారిలో 56గురి రక్తాన్ని పరీక్షించడం జరిగింది.

వైనాడుక్రమణసందర్భంలో ఏవరి స్థితివైనా ఎదుర్కొనేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు ప్రజలను సిద్ధపరచేకార్యానికి పూనుకున్నారు.

త్వరలోనే విత్తనాల సంస్థ ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వ సంకల్పంపై శ్రీ రామ్ సుభగ్‌సింగ్ ప్రకటన

హైదరాబాదు, జనవరి 9 (పి.టి.ఐ.)

ఉత్పత్తిని హెచ్చించడానికిగాను కర్షకులకు మేలిరకం విత్తనాలను సరఫరా చేయడానికి వివిధ ప్రాంతాలలో శాఖలు కలిగి ఉన్న విత్తనాల సంస్థ నొకదానిని భారత ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి డాక్టర్ రామసుభగ్ సింగ్ నేడిక్కడ అన్నారు.

మేలురకపు విత్తనాలకు ముందుముందు గిరాకి హెచ్చ గలదని, ముఖ్యంగా సాంప్రదాయ వ్యవసాయ కార్య క్రమాలను ఎక్కువ ప్రాంతాలకు విస్తరింప చేసినప్పుడు ఇది సంభవమని ఆయన అన్నారు

ప్రస్తుతం ఈ కార్యక్రమం దేశంలోని 16 జిల్లాలలో అమలులో ఉందని 1963-64 అంతానికల్లా మరో 140 జిల్లాలకు దీనిని విస్తరింపచేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

ముఖ్యంగా ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అత్యవసర పరిస్థితి దృష్ట్యా అధికాహారోత్పత్తికి అధిక ప్రాధాన్యత ఏర్పడ్డదని ఆయన అన్నారు. నెల కొల్పిన దేశంలోని వివిధ ప్రాంతాలలో మేలురకపు విత్తనాల క్షేత్రాల సమర్థవంతమైన నిర్వహణను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వహిస్తున్నాయని దీనికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని కేంద్రం అందజేస్తున్నదని శ్రీ రాం సుభగ్ సింగ్ అన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాల శీతోష్ణ స్థితులకు తగినట్లుగా ఆయా ప్రదేశాలలో మేలురకపు విత్తనాల సంక్రమ వంపిణీకి కేంద్రం నిర్వహణాశాఖ ఒకటి అవసరమని భావించడం ఇదివరకే జరిగిందని అన్నారు.

శాస్త్రీయ పద్ధతులలో మేలురకపు విత్తనాల ఉపయోగాన్ని వ్యవసాయ రంగంలో ప్రవేశ పెట్టడం ద్వారానే దేశంలో అధికాహారోత్పత్తిని సాధించగలమని అన్నారు.

మేలు రకపు విత్తనాల సంస్థ ఏర్పాటుకు ప్రణాళికా సంఘం ఆమోదించిందని సాధ్యమైనంత వరకూ ఈ సంవత్సరం మేనెలలోనే ఈసంస్థను స్థాపించడం జరుగవచ్చునని శ్రీరాం సుభాగ్ సింగ్ అన్నారు.

ఎగుమతులనాణ్యాంతగ్గకుండా చూడడం అవసరం

శ్రీ మనూభాయ్ షా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 9

అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న యిక్కడ ఎగుమతుల తనిఖీ సలహా మండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ స్వదేశం నుంచి ఎగుమతిఅయ్యే సరుకులనాణ్యంగురించి విదేశీ కొనుగోలుదార్లకు నమ్మకం ఏర్పడితేనే తప్ప ఎగుమతులను పెంచుకోవడం సాధ్యంకాదనీ, ఎగుమతి చేసే సరుకులు సరియైన ప్రమాణంలో నాణ్యమైనవిగా వుండేట్లు ఏర్పాట్లు చెయ్యడం కౌంసిల్‌లో వాటిని రవాణా చేసేముందు తనిఖీ చెయ్యడం అత్యవసరమని నొక్కి చెప్పారు. అంతర్జాతీయ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ డి. ఎస్. జోషి సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశమంతటా మాము ఉత్పత్తి చేసే సరుకులనాణ్యం విషయమై వ్యవసాయదారులు పరిశ్రమల దారులు, వ్యాపారస్తులు శ్రద్ధ వహించేట్టు చూడాలనీ ఉత్పత్తులనాణ్యం తగ్గకుండానూ సౌకర్యవాణాకముందు సరుకుల తనిఖీ చేసే ఏర్పాట్లవల్ల దేశంలో యీరకమైన శ్రద్ధాసక్తులు ఏర్పడగలవనీ, సరుకుల నాణ్యంవిషయంలో ఇండియాకుపట్టుదల ఉందనేవిషయం ఇప్పుడు ప్రపంచం అంతటా తెలియగలదనీ: ఆయన స్పష్టపరిచారు.

గత దశాబ్దంలో విదేశాలలో జపాను వాణిజ్యం అపారంగా పెరిగిందీ అంటే అందుకు యీనాణ్యపుపర్యవేక్షణేముఖ్య కారణమనీఅందువల్ల ఇతరఅభివృద్ధి చెందే దేశాలలోనవలె ఇండియాలో కూడా అన్ని ముఖ్యమైన ఉత్పత్తుల విషయంలోనూ నాణ్యపు పర్యవేక్షణకు, రవాణాకుముందు తనిఖీకి ఒక దళపు వారి కార్యక్రమాన్ని ప్రారంభించాలనీ సూచించారు.

జవుళి పరిశ్రమ ఉత్పత్తుల అన్నింటిని ఎగుమతి చేసేముందు ఇప్పుడు తనిఖీ చేయడం జరుగుతోందనీ, యీ జనవరి 1 నుండి సుగంధ ద్రవ్యాల విషయంలో కూడా నాణ్యపు పర్యవేక్షణ ప్రవేశ పెట్టబడిందనీ అన్నారు.

ఈనాణ్యపు పర్యవేక్షణ కార్యక్రమాన్ని అమలు జరపడంలో ఏమైనా ఫిర్యాదులువస్తే ఎగుమతుల తనిఖీ సలహా మండలి వాటిని తగువిధంగా పరిశీలించాలని నాణ్యపు పర్యవేక్షణ ఎగుమతికి ముందు సరుకుల తనిఖీ జరిగేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చెయ్యాలని యీ మండలి యిందు నిమిత్తం అధికార, అనధికార వాణిజ్య సంస్థల సహకారంతో ఒక దీర్ఘకాలికమైన విస్తృత కార్యక్రమాన్ని అమలు జరపాలని మనూభాయ్ షా అన్నారు.

ఎగుమతుల నాణ్యంపరిధైన ప్రమాణంలో వుండేట్టు చూడడమే గాకుండా వాటి ధరలు నిలకడగా వుండేట్టు చూడడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనీ యిందుకు గాను ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించినదనీ శ్రీ షా చెప్పారు.

ఉత్పత్తి దశలోనే నాణ్యం పర్యవేక్షణకు తగిన ఏర్పాట్లు చేసేట్లు యితే ఎగుమతికి ముందు సరుకులను తనిఖీచేసే కార్యక్రమం సులువుగా నిర్వహించడానికి వీలవుతుందనీ సరుకుల నాణ్యాన్ని పరీక్షించి వాటి మీద గుర్తులు వేయడం రోపం లేదా లేబుళ్లు, పరీక్షా కేంద్రాలు మొదలైనవి నెలకొల్పడంలో ప్రభుత్వానికి వ్యాపారస్థులకు తోడ్పడవలసినదిగా ఆయన శాస్త్రీయ సాంకేతిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

ప్రధానమైన సరుకుల విషయంలో నాణ్యపు పర్యవేక్షణ, రవాణాకు ముందు తనిఖీ ఎలా సాగించాలో మండలికి సలహా యిచ్చేందుకు గాను వ్యాపారస్థులు ఉత్పత్తి దారుల నివుణులతోకూడిన చిన్న చిన్న ప్రత్యేకసలహా సంఘాలను ఏర్పాటు చేసే విషయం కూడా మండలి పరిశీలించాలని శ్రీ షా సూచించారు.

బాపట్లలో రైఫిల్ శిక్షణ

బాపట్ల జనవరి 9 (వ్య. వి)

తెనాలి పోలీసు డిప్యూటిసూపరింటెండెంట్ శ్రీ వీరనారాయణరెడ్డి బాపట్లలో సివిలియన్ రైఫిల్ క్లబ్ ప్రారంభించిన పౌరులకు తగు శిక్షణ నిప్పించే నిమిత్తం పట్టణంలోని అనేక ప్రముఖులను, సంస్థలను సప్రదించగా అనేకమంది పోత్సహించారు అపటికప్పుడే అరవై మంది పౌరులు శిక్షణ పొందుటకు తమ సంసిద్ధతను వ్రాత పూర్వకంగా వెలిబుచ్చారు, ఆ తదుపరి శిక్షణ నిచ్చుటకు కావలసిన బహిరంగ స్థలాన్ని తీరాల రోడ్డులో నిర్మించారు జనవరి ఆఖరులోగా శిక్షణ ప్రారంభం అవుతుంది.

తమ కర్మాగారాలను కాపాడాలని మినియర్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి జనవరి 9 (రాయిటర్)

కటాంగాలో ఉత్పత్తిఅయ్యే మొత్తం విద్యుచ్ఛక్తిలో మూడువంతులు ఉత్పత్తి చేసే కోల్వేజ్ ప్రాంతంలోని విద్యుచ్ఛక్తి కేంద్రాలను పేల్చివేయడానికి కటాంగా సాయుధ దళాలు ప్రయత్నిస్తున్నాయని యూనియన్ మిలియర్ "దుహాట్ కటాంగా" ప్రకటించింది.

ఆ విద్యుచ్ఛక్తి కేంద్రాలను పేల్చివేయడమే జరిగితే కటాంగా. కాంగో ఆర్థిక జీవనంపైన దెబ్బతీయడంకాగలదని ఇక ముందైనా వీటికినష్టం కలుగజేయబడకుండా కాపాడాలని బాధ్యత గల పక్షాలన్నింటికి మిలియర్ విజ్ఞప్తి చేసింది.

కటాంగీస్ సాయుధ దళాలుకోల్వేజ్ ప్రాంతంలోని యూనియన్ మిలియర్ కర్మాగారాలన్నిటిని స్వాధీనపరచుకొన్నారని యంత్రాలన్నిని వారి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి ఉన్నాయని బ్రస్సెల్స్‌లోను న్యూయార్కులోనూ జారీ చేయబడిన మిలియర్ ప్రకటన పేర్కొన్నది.

కాంగోకు డెనిష్ సైనికులు

కోపెన్‌హాగన్, జనవరి 9 (రాయిటర్)

కాంగోలోని సమితి సైనిక దళాలకు సహాయంగా 162 మంది సైనికులు, అధికారులుగల ఒక పటాలాన్ని పంపడానికి డేనిష్ ప్రభుత్వం నిశ్చయించింది వీరు బయలుదేరే తేదీని యింకా ప్రకటించలేదు

షోంబేను అరెస్టు చేయాలని కటాంగా నాయకుల అభ్యర్థన

ఐక్యరాజ్యసమితి, జనవరి 9 (ఏ.పి.)

షోంబేను అరెస్టు చేయవలసిందిగా కోరుతూ కాంగో కేంద్ర ప్రభుత్వాన్ని సమర్థిస్తూ కటాంగాకు చెందిన ఎనిమిది మంది కటాంగీ నాయకులు వ్రాసిన లేఖను అమెరికా నేడు ప్రకటించింది ఆలేఖ వ్రాసిన వారిలో షోంబే మామ మేటామామో షోంబే మంత్రివర్గంలో వ్యాయశాఖ మంత్రి మేండా మినోంగో మొదలైన లాండా. బాయికే జాతుల నాయకులు చేరి ఉన్నారు.

ఈలేఖను కాంగోపోలీస్ ప్రధానమంత్రి సిరిల్ అదౌలా సేర వ్రాయటం జరిగింది వారు ఐక్యరాజ్యసమితికి వ్రాసిన లేఖలో కూడా "దక్షిణ కటాంగా"ను విముక్తం చేసినందుకు తమ కృతజ్ఞతలు తెల్లడిచేశారు

షోంబేపై విచారణ జరిపి కాంగో పోలీస్ ప్రభుత్వవ్యవస్థకు గుణపాఠమయ్యే రీతిగా అతడిని శిక్షించాలని కూడా వారు తమలేఖలో వ్రాశారు.

కార్మిక రంగంలో అవాంఛనీయ వ్యక్తుల పెత్తనం

నాయకత్వం గురించిన తగాదాపై తీర్పునిస్తూ బొంబాయి న్యాయమూర్తి తీవ్ర విమర్శ

బొంబాయి జనవరి 9 పి.టి.ఐ.

ఈ నాడు కార్మిక సంఘాల నిర్వహణ ప్రతి అడ్డమైన వాడికీ ఒక వ్యాపారంగా తయారై పోయిందని జీవితంలో నిజాయితీగల వృత్తి ఏదీ లేనివాడెవడైనా సరే ఈ వ్యాపారంలోకి దిగి కార్మికుల ఆదాయాల్లో నుండి కొంత భాగం కాజేయడం పరిపాటి ఐనట్టుగా తోస్తున్నదని నలుగురు కార్మికసంఘ నాయకుల అప్పీలును కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పులో బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ షా పేర్కొన్నారు.

కార్మిక సంఘాల నాయకత్వం ఈ స్థాయికి దిగజారి పోయినప్పుడు ఎంత త్వరగా దాన్ని నిర్మూలిస్తే సంబంధించిన అన్ని పక్షాలకు అంత శ్రేయస్కరం కాగలదని శ్రీషా అన్నారు.

బొంబాయి పోర్ట్ ట్రస్ట్ రైల్వే పనివారి సంఘానికి చెందిన డాక్టర్ శాంతి పటేల్ శ్రీసురేంద్ర దేశ్ ముఖ్ ఇంకా మరి ముగ్గురు బొంబాయి సిటీకోర్టు తీర్పుపైన హైకోర్టులో వేసుకొన్న అప్పీలును కొట్టివేస్తూ న్యాయమూర్తి శ్రీషా పై విధంగా తీర్పు చెప్పారు.

1960 సంవత్సరం జనవరి 2 న జరిగిన సంఘం ప్రత్యేక సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ జి. హెచ్. కాలే, కోశాధికారి శ్రీ ఆర్. జి పటేల్. అధ్యక్షుడు శ్రీపటారియాను అధికారం నుండి తొలగిస్తూ డాక్టర్ శాంతి పటేల్ శ్రీసురేంద్రదేశ్ ముఖ్ ప్రభుత్వులను వారి స్థానే నియమిస్తూ ఆమోదించిన తీర్మానం చెల్లదని బొంబాయి సిటీ కోర్టు తీర్పు చెప్పింది.

1960 సంవత్సరంజనవరి 2 నాడు కార్మిక సంఘం వ్యవహారాలతో అసంతృప్తి కలిగిఉన్న సభ్యులు ఒక సమావేశం జరిపారు. అధ్యక్షులు శ్రీ పటారియా సమావేశానికి అలస్యంగా వచ్చారు రాత్రి 9 గంటల వరకు లైట్లు ఆరిపోతాయని చెప్పి సభా కార్యక్రమాలను కొనసాగించకుండానే వెళ్ళిపోయారు. ఆ తరువాత సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. వి. దూబే సమావేశానికి అధ్యక్షత వహించి కార్యదర్శిని కోశాధికారిని తొలగిస్తూ అప్పీలు దారులను నియమిస్తూ తీర్మానం ఆమోదించినట్టు ప్రకటించారు.

తొలగించబడినవారు తీర్మానం అక్రమమైనదని పెట్టుకొన్న అర్జీపైన సిటీ కోర్టు తీర్మానం చెల్లనేరదని తీర్పు చెప్పింది.

ఖమ్మం ఆస్పత్రిలో శునకం శిశువును ఎత్తుకుపోయిన సంఘటన

(ఆంధ్రభూమి విలేఖరి)

ఖమ్మం, జనవరి 9

యిక్కడి గవర్నమెంటు హాస్పటల్‌లో ఇటీవల ఒక శునకం ఆరోజే పుట్టిన శిశువును ఎత్తుకొనిపోయిన విషాదకరమైన సంఘటన తెలియవచ్చినది. దానిని గురించి తెలిపిన కొన్ని వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

ఒక స్త్రీకి అతికష్ట ప్రసవమై ఏడవ మాసంలోనే మృతశిశువు పుట్టినట్టు ఆ మృతశిశువును గుడ్డలలోచుట్టి గదిలో ఒక పక్కన పెట్టినట్లు తల్లి స్పృహ లేని స్థితిలో ఉండగా ఒక కుక్కగదిలో చొరబడి మూటను నోటకరచుకుని పరుగెడుతుండగా అక్కడ ఉన్న కొందరు ఆ మూటను విడిపించినట్లు తెలియవస్తున్నది. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పటల్‌లో జరిగిన యీ దారుణమైన ఘటన యిక్కడ చాల సంచలనము కలిగించినది.

దక్షిణ కటాంగాపై పోరాటంలో 370 మంది బాలూ బాలు, ఇద్దరు బెల్జియన్ల మృతి

లియోపోల్డ్ విల్, జనవరి 9 (ఏ. యస్. పి.)

దక్షిణ కటాంగాలోని ఎమ్వేకా ప్రాంతంలో ఇటీవలి పోరాటంలో మొత్తం 370 బాలూ బాలు, ఇద్దరు బెల్జియనులు మరణించినట్టు ఇక్కడ పరిశీలకులు అంచనా వేశారు.

కాంగోలోని రక్షణ మంత్రిత్వశాఖ సైనిక సలహాదారు జనవరి మొదటులో ఇక్కడ మాట్లాడుతూ బాలూ బాలు తెగవారు కొన్ని బాలాల నుండి సాయుధ పోరాటానికి సూచనకున్నారని అన్నారు.

జనవరి 1 లుండూలాను అక్కడ జరిగిన సంఘటనల గూర్చి విచారణ జరుపడానికి ఇటీవలే నియమించారు.

సాయుధ దళాలలో సమైక్యభావన

శ్రీ చవాన్ ప్రశంస

కలకత్తా, జనవరి 8 (యు.ఎన్.ఐ.)

రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ బెంగాల్ ఉత్తర సరిహద్దులలో నిన్నటి రోజు పైనికాధికారులను, జవాన్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, యిటీవలి సంఘటనలవలితంగా మొత్తం దేశంలో నవచైతన్యం ఏర్పడిందనీ: అమందపు ఒకలేనన్న భావం సాయుధదళాల సభ్యులలో యిప్పుడు కలిగిందనీ చెప్పారు.

ఖుడ్జెట్ నివేదిక నేడే పరిశీలనకు కార్పొరేషన్ సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9

నగర మునిసిపల్ కార్పొరేషన్ వచ్చే ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌ను రేపు సాయంత్రం 3 గంటలకు జరుగనున్న పర్వసభ్య సమావేశంలో సమర్పిస్తారు.

రేపే ఉదయం 10-30 గంటలకు !

నటీనటులు: ఎన్. టి. రామారావు. గుమ్మడి. రేలంగి సి. ఎస్. ఆర్. బాలయ్య, కృష్ణకుమారి, సంధ్య, జూనకి, ఇ. వి. సరోజ. ఎల్. విజయలక్ష్మి గిరిజ

సాగర్-హైదరాబాద్ మనోహర్-సికిందరాబాద్

జనవరి 11, 12, 13, 14 తేదీలలో రోజు 4 ఆటలు : 10-30 2-30. 7-30 10-30

లక్ష్మీటాకీస్-వరంగల్ ప్రభాత్ టాకీస్-ఖమ్మం

ఆకాశవాణి

శుక్రవారం
11-1-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి కిలే) 6-35 కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లమున వార్తలు 6-45 భక్తి రంజని 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రస్తుతాంశం 7-30 గాంధీ మార్గము 7-30 హిందూస్తానీ సంగీత రక్షణ 7-45 షేక్ దావూద్; తక్లా 8-00 ఇంగ్లీషులో వార్తలు 8-15 పర్వతనేని వీరయ్య చౌదరి (గాత్రం) 9-00 ప్రసారసమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి కిలే)1-00 రేడియో కళాశాల 1-30 శంకరరావు; సితార్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ వి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ వి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా: 3-00 స్థానిక ప్రకటనలు 3-05 ప్రాంతీయ వార్తలు 3-20 మరాఠీ శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ పథ్ (ఉర్దూ) 7-30 ఉర్దూలో వార్తలు 7-45 కర్ణాటకసంగీత కచేరి (మద్రాసునుండి కిలే) 8-55 నేటి విశేషాంశం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఢిల్లీ నుండి కిలే 9-30 హైదరాబాదు ఎ వలె 9-45 దూవరీ తిందగీ నాటిక [ఉర్దూ] 10-15 షేక్ దావూద్ తక్లా 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ మూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (3855 కిలోసై)

ఉ: 1-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె 9-00 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన 2-01 కే. రాజ్యలక్ష్మి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి మద్రాసు నుండి కిలే) 7-45 హైదరాబాదు ఎ వలె 9-30 లోఫి: నాటిక 9-45 పర్వతనేని వీరయ్య చౌదరి (గాత్రం) 10-30 హైదరాబాదు ఎ వలె 10-35 వాతావరణ మూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 ప్రసార తరంగిణి 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 గాంధీమార్గము. 7-30 భువనేశ్వరరావు: వీణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైద్రాబాద్ ఎ వలె 9-00 న్యూస్ కామెంటరీ 9-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 గాత్ర సంగీతము 1-30 పి. భువనేశ్వరరావు: వీణ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన, వార్తల ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-10 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతకచేరి 8-55 ఈరోజు విశేషం 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 నాటిక (హైదరాబాద్ మండికిలే) 9-15 గాత్ర సంగీతం 10-30 వాతావరణ మూచన ప్రసార సమాప్తి.

Printed by K. R. Parrabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nanda gopal, L.M.E. Editor: Gora Sastri.